www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా...
శుక్రవారం 29 - 8 - 2025 సంపుటి : 1 సంచిక : 51 పేజీలు : 12 వెల : 5/- తెలంగాణ/ఆంధ్రప్రదేశ్




# కామారెడ్డి జిల్లాలో వర్ష బీభత్సం..

కుంభవృష్టి ధాటికి స్తంభించిపోయిన
## జనజీవనం...





2లో...

## బీబీపేట–కామారెడ్డి మార్గంలో కొట్టుకుపోయిన వంతెన

- జిల్లాల్లో తీరని నష్టం - రోడ్లు, కల్వర్లుకు గండ్లు.. రాకపోకలు అంతరాయం
- నీట మునిగిన దాదపు అన్ని పంటలు...

## మెదక్–బోధన్ మార్గంలో నిలిచిన రాకపోకలు



## వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే

విశ్వంభర, హైదరాబాద్: భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణలోని పలు జిల్లాల్లో అనేక ప్రాంతాలు వరద గుప్పిట చిక్కుకున్నా యి. వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందు కు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సమీక్షించేం దుకు వెళ్లారు. అందులో భాగంగా సీఎం హెలి కాప్టర్‌లో పర్యటిస్తూ ఏరియల్ సర్వే నిర్వహిం చారు. అనంతరం ఎల్లంపల్లి ప్రాజెక్టును ఆయన సందర్శించి వరద ప్రవాహాన్ని పరిశీలించారు.



2లో...

## తెలంగాణ సీఎస్ సర్వీసు పొడిగింపు

- కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- మరో 7 నెలలు సీఎస్‌గా కొనసాగనున్న రామకృష్ణారావు

విశ్వంభర, హైదరాబాద్: తెలంగాణ సీఎస్ రామకృష్ణారావు సర్వీసు పొడిగిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 31న రామ కృష్ణారావు పదవీ విరమణ చేయాల్సి ఉండగా ఆయన సర్వీసు పొడిగించాలని డీవోపీటీని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దీంతో మరో 7 నెల లు సర్వీసు పొడిగిస్తూ కేంద్రం ఉత్తర్వు లు ఇ చ్చింది. మార్చి వరకు రామకృష్ణారావు తెలంగా ణ సీఎస్‌గా కొనసాగనున్నారు.



## ఓట్లను దొంగిలిస్తే బిహార్ ప్రజలు సహించరు

- రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించారు
- అందులో ఎక్కువమంది బడుగు బలహీనవర్గాల వారే
- 'ఓట్ చోరీ'గురించి మరిన్ని ఆధారాలు బయటపెడతా
- "ఎన్నికల సంఘం, బీజేపీ కుమ్మక్కై ఓట్లను దొంగిలించాయి
- గతంలో మహారాష్ట్ర, హరియాణా, కర్ణాటకలో ఇదే పంథా కొనసాగించారు..
- 'ఓటర్ అధికార్ యాత్ర'లో రాహుల్ గాంధీ వ్యాఖ్యలు

2లో...

## జపాన్, చైనా పర్యటనకు ప్రధాని

భారత్-జపాన్ 15వ వార్షిక సదస్సులో పాల్గొననున్న మోడీ
చైనాలో జరిగే ఎస్‌సీవో శిఖరాగ్ర సదస్సుకు వెళ్లి జిన్‌పింగ్, పుతిన్‌లో భేటీ
ట్రంప్ సుంకాల వేళ ప్రాధాన్యం సంతరించుకున్న ప్రధాని పర్యటన



2లో...

## ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించగలిగాం

14 గ్రామాల ప్రజలను రాత్రికి రాత్రే పునరావాస కేంద్రాలకు తరలించాం
కామారెడ్డి జిల్లాలో ఇద్దరు వ్యక్తులు మృతి, ఒకరు గల్లంతు
వాతావరణం అనుకూలించకపోవడంతో ముఖ్యమంత్రి స్వయంగా రివ్యూ చేయలేకపోయారు
సంక్లిష్ట పరిస్థితుల్లో సమర్థవంతంగా పనిచేసిన జిల్లా యంత్రాంగానికి అభినందనలు
కామారెడ్డి వరద పరిస్థితిపై మంత్రి సీతక్క సమీక్ష - జిల్లా యంత్రాంగానికి మార్గనిర్దేశం చేసిన సీతక్క

2లో...

## క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదిక కావాలి



- క్రీడా సంస్కృతిని పెంపొందించేందుకు కృషి
- ఈరంగాన్ని ప్రోత్సహించేందుకు గతంతో పోల్చితే 16 రెట్లు బడ్జెట్ పెంచాం
- యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం
- స్టేడియాలు, అధునాతన పరికరాలు ఉన్నా ఆశించిన స్థాయిలో ఫలితాలు లేవు..
- తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు బోర్డు ప్రణాళిక రూపొందించాలి
- తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డ్ సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
- ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో పాల్గొనేలా చూస్తే ఫలితాలు వాటంతటవే వస్తాయిః కపిల్‌దేవ్
- ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు,ఉండేలా చూడాలిః అభినవ్ బింద్రా
- ఫిజియోథెరపిస్టు కోర్సులను క్రీడా యూనివర్సిటీలో ప్రారంభించాలిః ఉపాసన కొణిదెల
- క్రీడా పోటీలు, సబ్ కమిటీల ఏర్పాటుపై బోర్డు తీర్మానాలు

2లో...

## ప్రతి కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉండాలి

- జనాభా స్థిరీకరణతోపాటు క్షీణతను నిరోధించడానికి ఇది దోహదం
- సంతానోత్పత్తి రేటు తక్కువగా ఉన్న సమాజాలు అంతరించిపోయే ప్రమాదం
- జనాభా సమతుల్యత సమస్యను ప్రతి దేశం ఎదుర్కొంటోంది
- మతమార్పిడిలు ఆందోళన కలిగిస్తున్నాయి
- బీజేపీతో ఎటువంటి విభేదాలు లేవు
- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్

2లో...

## తెలంగాణలో చేనేత రంగానికి జీఎస్టీ రద్దు చేయాలి

జోడో యాత్రలో ఇచ్చిన హామీని అమలు చేయాలి
రాహుల్ గాంధీకి బొల్ల శివ శంకర్ బహిరంగ లేఖ



11లో...

## జపనీస్ సెమికండక్టర్ పరిజ్ఞానానికి ముఖద్వారంగా తెలంగాణ

- రూ.8కోట్ల వ్యయంతో సిఎంపి ప్యాడ్ హబ్ ఏర్పాటు
- ముందుకొచ్చిన జపాన్‌కుచెందిన టోహెూ కోకి సెయిసాకుషో సంస్థ
- ఈమేరకు ఆ సంస్థ, టివర్క్సుకు మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది విద్యార్థులు, పరిశోధకులు, అంకుర సంస్థలకు
- ఈ ప్యాడ్ హబ్ ఎంతో ఉపయోగపడుతుంద
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

2లో...




## భారీగా నష్టపోయిన జిల్లాలకు అదనంగా నిధులు

రాష్ట్రంలో భారీ వర్షాలు, వరద పరిస్థితులపై నిరంతరం సమీక్షిస్తున్నాం
ప్రాణ నష్టం, ఆస్తినష్టం వీలైనంత మేరకు తగ్గించేలా చర్యలు తీసుకున్నాం
వరదల్లో చిక్కుకున్నవారికి డ్రోన్ల ద్వారా ఆహారాన్ని అందిస్తున్నాం
యుద్ధ ప్రాతిపదికన రవాణా సౌకర్యాలు పునరుద్ధరిస్తున్నాం
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2లో...

# ప్రతి కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉండాలి

మొదటిపేజీ తరువాయి...



**విశ్వంభర,నేషనల్ బ్యూరో:** సంతానోత్పత్తి రేటు తక్కువగా ఉన్న సమాజాలు అంతరించిపోయే ప్రమాదం ఉందని, అందుకే ప్రతి భారతీయ కుటుంబం ముగ్గురు పిల్లలు ఉండేలా చూసుకోవాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ పిలుపునిచ్చారు. జనాభా స్థిరీకరణతోపాటు క్షీణతను నిరోధించడానికి ఇది దోహదపడుతుందన్నారు. ఆరెస్సెస్ వందేళ్లు పూర్తిచేసుకున్న నేపథ్యంలో ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన మత మార్పిడిలు, చొరబాట్లు, హిందూ-ముస్లిం ఐక్యత, పలు రాష్ట్రాల్లో భాషా వివాదాలు వంటి అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీతో ఎటువంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు.

**ముగ్గురు పిల్లలు..**

"సరైన వయసులో వివాహం చేసుకోవడం, ముగ్గురు పిల్లల్ని కనడం అనేది తల్లిదండ్రులకు, పిల్లలకూ ఆరోగ్యకరం. జనాభా పెరుగుదల ఓ వరమైనప్పటికీ.. కొంత భారమే. అందరికీ ఆహారం సహా అన్ని వసతులు అందించాలి. జనాభా నియంత్రణ విధానం ఉన్నది అందుకే.

ముగ్గురికంటే ఎక్కువ పిల్లలు ఉండకుండా జాగ్రత్త పడాలి. తద్వారా పెంపకంలో ఇబ్బందులు రావు. ఈ వాస్తవాన్ని అంగీకరిస్తూ ముగ్గురు పిల్లలు ఉండేలా కొత్త తరాలు చూసుకోవాలి" అని భాగవత్ పేర్కొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో వర్ష బీభత్సం..



మొదటిపేజీ తరువాయి...

విశ్వంభర, కామారెడ్డి: కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. కుంభవృష్టి ధాటికి పలుచోట్ల జనజీవనం స్తంభించిపోయింది. చాలా ప్రాంతాల్లో రోడ్లు ధ్వంసమయ్యాయి. బీబీపేట నుంచి కామారెడ్డి వెళ్లే మార్గంలో వరద నీటి దాటికి వంతెన కొట్టుకుపోయింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు క్యాసంపల్లి శివారులో వరద తీవ్రతకు జాతీయ రహదారి బైపాస్ రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో నిజామాబాద్ వైపు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

**మెదక్-బోధన్ మార్గంలో నిలిచిన రాకపోకలు**

పోచారం జలాశయానికి భారీగా వరద పోటెత్తడంతో మెదక్, బోధన్ ప్రధాన రహదారిపై హై లెవల్ వంతెన కొట్టుకుపోయింది. దీంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఇరువైపులా వాహనాలు రాకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. మరో మార్గం నుంచి వాహనాలు ప్రయాణించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేశారు.



# జపాన్, చైనా పర్యటనకు ప్రధాని

మొదటిపేజీ తరువాయి...

**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** ప్రధాని నరేంద్ర మోడీ రెండు దేశాల పర్యటన మొదలైంది. ఇందులో భాగంగా గురువారం రాత్రి ప్రధాని మోడీ ఢిల్లీ నుంచి జపాన్ కు పయనమయ్యారు. ఆ దేశ ప్రధాని షిగేరు ఇషిబా ఆహ్వానం మేరకు ఈ నెల 29 నుంచి 30 వరకు అక్కడ పర్యటించనున్నారు. ఇందులో భాగంగా భారత్-జపాన్ 15వ వార్షిక సదస్సులో పాల్గొననున్నారు. ప్రధాని మోడీ చివరిసారి 2023 మేలో జపాన్‌లో పర్యటించారు. అనంతరం షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు చైనా చేరుకోనున్నారు."జపాన్-భారత్‌ల మధ్య సంబంధాలు గత 11 ఏళ్లుగా స్థిరమైన, గణనీయమైన పురోగతి సాధించాయి. ప్రస్తుత పర్యటనలో భాగంగా ఇరుదేశాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక, అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించడంపై దృష్టిసారిస్తాను. మరోవైపు.. ఎస్‌సీవోలో భారత్ నిర్మాణాత్మక సభ్యదేశం. ఉమ్మడి సవాళ్లను పరిష్కరించేందుకు, ప్రాంతీయ సహకారాన్ని విస్తృతం చేసేందుకు ఎస్‌సీవో సభ్యదేశాలతో కలిసి పనిచేసేందుకు కట్టుబడిఉంది. ఈసదస్సులో భాగంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ తదితరులతో భేటీ అయ్యేందుకు ఎదురు చూస్తున్నాను" అని పర్యటనకు బయల్దేరే ముందు ప్రధాని మోడీ ఓ ప్రకటన విడుదల చేశారు.చైనాలోని తియాంజిన్ వేదికగా ఈ నెల 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో ఎస్‌సీవో శిఖరాగ్ర సదస్సు నిర్వహించనున్నారు. 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణల అనంతరం ప్రధాని మోడీ ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఆ దేశంలో చివరిసారి 2018లో పర్యటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై విరుచుకుపడుతున్న వేళ.. ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్‌పై అగ్రరాజ్యం విధిస్తున్న సుంకాలను ఇటీవల డ్రాగన్ ఖండించిన విషయం తెలిసిందే.



# ఓట్లను దొంగిలిస్తే బిహార్ ప్రజలు సహించరు..

మొదటిపేజీ తరువాయి...

**విశ్వంభర,పాట్నా:** 'ఓట్ చోర్- గద్దీ ఛోడ్' అనే నినాదంతో 'ఓటర్ అధికార్ యాత్ర' చేపట్టిన కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ .. బీజేపీ, ఎన్నికల సంఘంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. తమ ఓట్లను దొంగిలిస్తే బిహార్ ప్రజలు సహించబోర న్నారు. ఓటర్ల జాబితా నుంచి రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించారని ఆక్షేపించారు. అందులో ఎక్కువ మంది బడుగు బలహీనవర్గాల వారే ఉన్నారని అన్నారు.సీతామఢీలో నిర్వహించిన ఓటర్ అధికార్ యాత్రలో గురువారం ఆయన మాట్లాడుతూ.. 'ఓట్ చోరీ' గురించి రానున్న రోజుల్లో మరిన్ని ఆధారాలు బయటపెడతానని అన్నారు. "ఎన్నికల సంఘం, బీజేపీ కుమ్మక్కై ఓట్లను దొంగిలించాయి. గతంలో మహారాష్ట్ర, హరియాణా, కర్ణాటకలో ఇదే పంథా కొనసాగించారు. ఇప్పుడు బిహార్ వంతు వచ్చింది. కానీ, ఇక్కడి ప్రజలు దీన్ని సహించరు." అని అన్నారు. యాత్రలో భాగంగా స్థానిక సీతాదేవి ఆలయాన్ని రాహుల్ సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధానమంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఘాటు విమర్శలు చేశారు.



# క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదిక కావాలి




**విశ్వంభర, హైదరాబాద్:** ఖేలో ఇండియా, కామన్ వెల్త్, ఒలింపిక్స్ ఇలా ఏ పోటీలు నిర్వహించినా వాటిలో తెలంగాణకు అవకాశం కల్పించాలని తెలంగాణ స్పోర్ట్స్ హబ్ తీర్మానం చేసింది. రాష్ట్రంలో స్టేడియాల నిర్వహణ, వసతులు మెరుగుపర్చడం, కోచ్‌లు, ట్రైనర్‌లకు శిక్షణ, క్రీడా పాలసీలో వివిధ అంశాలపై ప్రణాళిక రూపకల్పన, అమలుకు సబ్ కమిటీల ఏర్పాటుకు బోర్డు తీర్మానాలు చేసింది. తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు మొదటి సమావేశం హైదరాబాద్‌లో గురువారం జరిగింది. సమావేశంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత రెడ్డి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా విధానం, క్రీడల ప్రోత్సాహం విషయంలో ప్రతి ఒక్కరూ హైదరాబాద్ గురించి మాట్లాడుకోవాలనేదే తన లక్ష్యమన్నారు. క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదికగా మారాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. తెలంగాణకు ఐటీ సంస్కృతి ఉందని... రాష్ట్రంలోని ప్రతి కుటుంబం తమ పిల్లలు ఐటీ రంగంలో ఉండాలని కోరుకుంటున్నారని... అలానే క్రీడా సంస్కృతి రావాలని తాను అభిలషిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. క్రీడా రంగం ప్రోత్సాహానికిగానూ గతంతో పోల్చితే 16 రెట్లు బడ్జెట్ పెంచామని సీఎం వివరించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని సీఎం తెలిపారు. క్రీడా రంగం ప్రాధాన్యతను పెంచేందుకు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్టేడియాలు, అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నా ఆశించిన స్థాయిలో ఫలితాలు లేవని, వాటిని సమగ్రంగా సద్వినియోగం చేసుకోవడంతో పాటు క్రీడా రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు బోర్డు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం కోరారు. క్రీడా రంగం అభివృద్ధికి నిధులు, నిపుణులు, నిర్వహణ అవసరమైనందునే బోర్డులో ప్రముఖ కార్పొరేట్లు, క్రీడాకారులు, క్రీడా నిర్వాహకులకు చోటు కల్పించామని సీఎం తెలిపారు. ఇండియా క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ మాట్లాడుతూ తొలుత క్రీడా సంస్కృతిని పెంపొందించాలని... ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో పాల్గొనేలా చూస్తే ఫలితాలు వాటంతటవే వస్తాయని అభిప్రాయపడ్డారు. హర్యానాలో కుస్తీతో ప్రతి క్రీడకు పల్లెల్లో చోటు ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రముఖ షూటర్ అభినవ్ బింద్రా మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు, వ్యాయామ సంచాలకుడు ఉండేలా చూడాలన్నారు.

# ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించగలిగాం




మొదటిపేజీ తరువాయి...

**విశ్వంభర,కామారెడ్డి:** కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితులపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ, ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ఎస్పీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, స్పెషల్ ఆఫీసర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఫైర్ అదనపు డీజీ నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ సంగ్వాన్, ఎస్పీతో పాటు అనేకమంది ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సమీక్షలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శక త్వంలో అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా పనిచేశారని,

క్లౌడ్ బరస్ట్ కారణంగా ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గాల్లో ఏర్పడిన భయంకర వరద పరిస్థితులను ఎదుర్కొని ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించగలిగారని పేర్కొన్నారు. హాస్టల్లో చిక్కుకున్న 300 మంది విద్యార్థులను రక్షించడం, పోచారం డ్యామ్ కింద మునిగిపోయిన 14 గ్రామాల ప్రజలను రాత్రికి రాత్రే పునరావాస కేంద్రాలకు తరలించడం వంటి చర్యలు అధికారుల కృషి, సమన్వయానికి నిదర్శనమని మంత్రి అభినందించారు.కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా ఒకరు గల్లంతైనట్టు సమాచారం అందిందని తెలిపారు. వాతావరణం అనుకూలించకపో వడంతో ముఖ్యమంత్రి స్వయంగా రివ్యూ చేయలేకపోయారని మంత్రి సీతక్క వివరించారు. రోడ్లు, చెరువుల కట్టలు దెబ్బతిన్న ప్రాంతాల్లో వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని, వాతావరణ శాఖ హెచ్చరికలను ప్రజలకు తెలియజేయాలని, ప్రమాదకర రహదారులపై పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలు నిలిపివేయాలని సూచించారు. ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో శానిటేషన్ పనులు వేగవంతం చేసి వ్యాధులు ప్రబలకుండా చూడాలని, ఇండ్లలోకి చేరిన నీటిని తొలగించి శుభ్రపరచాలని ఆదేశించారు. వరద ప్రభావంతో ఇళ్లు కోల్పోయిన బాధితులకు పరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు. అలాగే వ్యవసాయ,

విద్యుత్, పంచాయతీరా జ్ శాఖలు నష్టాన్ని అంచనా వేసి నివేదిక సమర్పించాలని సూచించారు.మండల స్థాయికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం అందించాలని, వాగులు, చెరువుల కింద ఉన్న గ్రామాల ప్రజలను నిరంతరం

అప్రమత్తం చేస్తూ నష్టం జరగకుండా అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి పని చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కామారెడ్డి జిల్లా ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా వరద బీభత్సాన్ని చవిచూసిందని, ఈ క్లిష్ట పరిస్థితుల్లో చక్కగా పనిచేసిన జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలియజేస్తున్నానని మంత్రి సీతక్క అన్నారు.

# జపనీస్ సెమికండక్టర్ పరిజ్ఞానానికి ముఖద్వారంగా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి...

**విశ్వంభర, హైదరాబాద్:** జపనీస్ సెమీకండక్టర్ సాంకేతిక పరిజ్ఞానానికి తెలంగాణా ముఖద్వారంగా అభివృద్ధి చెందుంతోందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సెమీకండకర్ల తయారీలో కీలకమైన కెమికల్, మెకానికల్ పాలిషింగ్ (సిఎంపి) టెక్నాలజీని స్థానికంగా అందుబాటులోకి తెచ్చేందుకు జపాన్ కు చెందిన టోహో కోకి సెయిసాకుషో సంస్థ ముందుకు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేసారు. భారత్ లో తొలిసారి సిఎంపి ప్యాడ్ హబ్ ను రూ.8 కోట్ల వ్యయంతో ఆ సంస్థ ఏర్పాటు చేస్తుంది. ఈ మేరకు టోహో కోకి సెయిసాకుషో, టి-వర్క్స్ మధ్య అవగాహన ఒప్పందరం కుదిరిందని శ్రీధర్ బాబు తెలిపారు. దేశంలోనే అతి పెద్ద ఫోటో టైపింగ్ కేంద్రం టి-వర్క్స్ ను జపనీస్ సంస్థ భాగస్వామిగా ఎంపిక చేసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేసారు. విద్యార్థులు, పరిశోధకులు, అంకుర సంస్థలకు ఈ ప్యాడ్ హబ్ ఎంతో ఉపయోగపడు తుందని ఆయన వివరించారు. సిఎంపి సేవలు అవసరమైన పరిశ్రమలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. సెమీ కండక్టర్ పరిశ్రమకు విడిభాగాలు అందించే చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని తెలంగాణా ప్రతిష్టను పెంచాలని ఆయన కోరారు. జపనీస్ పరిశ్రమలు, అంకుర సంస్థలు, పరిశోధకుల కోసం టీవర్క్స్‌లో ప్రత్యేకంగా ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సును' నెలకొల్ప నున్నట్టు శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సాంకేతికత అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇక్కడ శిక్షణ పొందిన వారు స్థానికంగా సిఎంపి ప్యాడ్ లను సొంతగా తయారు చేయగలిగే పరిజ్ఞానం పొందగలుగుతా రు. దీని కోసం తొలుత ఒకటి లేదా రెండు చిన్న, మధ్య తరగతి పరిశ్రమలను ఎంపిక చేసి శిక్షణ అందిస్తామని శ్రీధర్ బాబు వెల్లడించారు.

# భారీగా నష్టపోయిన జిల్లాలకు అదనంగా నిధులు

విశ్వంభర, హైదరాబాద్ :- రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు, వరద పరిస్థితులు, సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కొద్ది సమయంలోనే ముఖ్యంగా మెదక్, కామారెడ్డి ఆదిలాబాద్ జిల్లాల్లో కనీవినీ ఎరుగని రీతిలో వర్షపాతం నమోదైందన్నారు. అయినా కూడా ప్రాణ నష్టం, ఆస్తినష్టం వీలైనంత మేరకు తగ్గించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు బుధవారం మధ్యాహ్నం నుంచే పరిస్థితిని సమీక్షించామని వెల్లడించారు. వరదల్లో చిక్కుకున్నవారికి డ్రోన్ల ద్వారా ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. సిరిసిల్ల జిల్లాలోని నర్మల గ్రామం వద్ద బుధవారం నాడు మానేరు వాగు వరదల్లో చిక్కుకున్న ఐదుగురిని హెలికాప్టర్ ద్వారా రక్షించామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు వారం రోజుల క్రితమే కోటి రూపాయిల చొప్పున నిధులు విడుదల చేశామని, ప్రస్తుతం అతి భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న జిల్లాలకు అదనంగా ఎన్ని నిధులైనా మంజూరు చేస్తామని తెలిపారు. భారీ వర్షాలతో స్థంభించిన జాతీయ రహదారితోపాటు పంచాయితీరాజ్, ఆర్ %డ%బీ రోడ్లను క్లియర్ చేశామని, దెబ్బతిన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన తాత్కాలికంగా పునరుద్ధరిస్తున్నామనితెలిపారు. పలు మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాలకు రహదారి సౌకర్యాలు దెబ్బతిన్నాయని వీటిని వెంటనే పునరుద్ధరించేలా ఆదేశించామన్నారు. జిల్లాల్లో రెవెన్యూ. పోలీసు యంత్రాంగం చిత్తశుద్ధితో 24%శ%7 పనిచేస్తున్నాయని తెలిపారు. గురువారం విపత్తుల నిర్వహణా శాఖ అధికారులతో మంత్రిసమీక్షించారు. అలాగే మెదక్ కామారెడ్డి సిరిసిల్ల నిర్మల్ జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ వర్షాలు వరదలపై ఆయా జిల్లాల యంత్రాంగంతో నిరంతరం మానిటరింగ్ చేసుకోవాలని సూచించారు.వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత నష్టాన్ని అంచనా వేయాలని సూచించారు. వర్షాలతో చనిపోయిన వారి కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో వర్ష బీభత్సం దృష్ట్యా ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు పని చేస్తున్నాయని, అవసరాన్ని బట్టి హెలికాప్టర్‌ల ద్వారా బాధితులను ఆదుకోవడానికి సిద్ధం చేశామని వివరించారు. కూలిపోయిన ఇండ్లు, నష్టపోయిన రైతులను ఆదుకుంటామని మంత్రి ప్రకటించారు. ఒక్క మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కేవలం ఒక గంట వ్యవధిలో 700 మిల్లీమీటర్ల వర్షం కారణంగా నీటి వనరులు పూర్తిగా నిండిపోయాయని, వాటని నుంచి ఉధృతంగా నీరు బయటకు వెళ్లడంతో గట్లు దెబ్బతిని తీవ్ర నష్టాన్ని కలిగించిందని వివరించారు.

# సికింద్రాబాద్-తిరుపతి వందేభారత్‌కు ఇక 20 కోచ్‌లు!

**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** వందేభారత్‌కు లభిస్తున్న ఆదరణ నేపథ్యంలో రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్-తిరుపతి సహా ఏడు మార్గాల్లో నడిచే వందేభారత్ రైళ్ల కోచ్‌ల సంఖ్యను పెంచాలని నిర్ణయించింది. సికింద్రాబాద్-తిరుపతి, మంగళూరు సెంట్రల్-తిరువనంతపురం, చెన్నై ఎగ్మోర్-తిరునల్వేలి, మదురై-బెంగళూరు కంటోన్మెంట్, దేవ్‌గఢ్-వారణాసి, హవ్‌డా-రౌర్కెలా, ఇందౌర్-నాగ్‌పుర్ మధ్య నడిచే వందేభారత్ రైళ్లలో ఎక్కువ కోచ్‌లు అందుబాటులో ఉండనున్నాయి. ప్రస్తుతం మూడు మార్గాల్లో 16 కోచ్‌లు, నాలుగు రూట్‌లలో ఎనిమిది కోచ్‌ల వందేభారత్ రైళ్లు నడుస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. 16 కోచ్‌ల రైలును 20 కోచ్‌లతో, ఎనిమిది కోచ్‌ల రైళ్ల స్థానంలో 16 కోచ్‌లకు అప్‌గ్రేడ్ చేయనున్నట్లు రైల్వే బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ప్రజా సంబంధాలు) దిలీప్ కుమార్ వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో (జులై 31, 2025 నాటికి) వందేభారత్ రైళ్ల రద్దీ సమాచారాన్ని పరిగణనలోకి తీసుకొని వీటిని అందుబాటులో ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

**సికింద్రాబాద్-తిరుపతి 20 కోచ్‌లు..**

సికింద్రాబాద్-తిరుపతి సహా మంగళూరు సెంట్రల్- తిరువనంతపురం, చెన్నై ఎగ్మోర్-తిరునల్వేలి మార్గాల్లో ప్రస్తుతం 16 కోచ్‌ల వందేభారత్ నడుస్తుండగా.. దీనిని 20 కోచ్‌లకు పెంచనున్నారు. మిగతా నాలుగు మార్గాల్లో ఎనిమిది కోచ్‌ల రైళ్లు నడుస్తుండగా.. వాటి స్థానంలో 16 కోచ్‌లు అందుబాటులోకి రానున్నాయి. ఈ ఏడు మార్గాల్లో కోచ్‌ల అప్‌గ్రేడ్‌తోపాటు మరిన్ని 20 కోచ్‌ల వందేభారత్ రైళ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని రైల్వే అధికారులు పేర్కొన్నారు.

# కోటి దాటిన టీచర్ల సంఖ్య..

## కేంద్ర విద్యాశాఖ తాజా నివేదికలో వెల్లడి - ఈ ఏడాది గణనీయంగా తగ్గిన డ్రాపౌట్స్

**విశ్వంభర,నేషనల్ బ్యూరో:** ఈ విద్యా సంవత్సరంలో దేశంలో ఉపాధ్యాయుల సంఖ్య కోటి దాటినట్లు కేంద్ర విద్యాశాఖ తాజా నివేదిక వెల్లడించింది. గతంలో ఏ విద్యా సంవత్సరంలో ఈ స్థాయిలో ఉపాధ్యాయుల సంఖ్య నమోదు కాలేదని, పాఠశాల విద్య చరిత్రలోనే ఇది చెప్పుకోదగిన విషయమని పేర్కొంది. ఈ పెరుగుదల అనేది ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తి మెరుగుపడటం, నాణ్యమైన విద్య, ఉపాధ్యాయుల లభ్యత విషయంలో ప్రాంతీయ అసమానతల సమస్యను పరిష్కరించడాన్ని సూచిస్తోందని పేర్కొంది. 'యూ-డైస్ ప్లస్' (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్) పేరుతో దేశవ్యాప్తంగా పాఠశాలల విద్యా సమాచారాన్ని కేంద్ర విద్యాశాఖ క్రోడీకరిస్తోంది. దీని ప్రకారం 2024-25 విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయుల సంఖ్య 1.01 కోట్లుగా నమోదైంది. గతేడాది 98లక్షలుగా ఉండగా, అంతకుముందు ఏడాది (2022-23లో) 94.8లక్షలుగా రికార్డయ్యింది. గత రెండేళ్లతో పోలిస్తే.. ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత స్థాయిల్లో ఈ ఏడాది డ్రాపౌట్ రేట్లలో గణనీయంగా తగ్గింది. సెకండరీ స్థాయి విద్యను అందించే పాఠశాలల సంఖ్య పెరగడం విద్యార్థుల చదువు కొనసాగింపునకు దోహదం చేస్తోందని తాజా నివేదిక తెలిపింది. విద్యార్థులు నమోదుకాని


పాఠశాలలతోపాటు ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య క్షీణిస్తోందని, ప్రభుత్వాల చిత్తశుద్ధితోనే ఇది సాధ్యమవుతోందని అభిప్రాయపడింది. గతేడాదితో పోలిస్తే ఒకే ఉపాధ్యాయుడు ఉన్న పాఠశాలల సంఖ్య 6శాతం తగ్గగా.. సున్నా నమోదిత పాఠశాలల సంఖ్య 38శాతం తగ్గడం చెప్పుకోదగ్గ పురోగతిని సూచిస్తోందని నివేదిక పేర్కొంది.

# ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ వైద్య సేవలను అందిస్తున్నాం

# ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలి

## - ఈనెల 31 తేదీ లోపు చెల్లించకపోతే వైద్య సేవలు నిలిపివేస్తాం

## -శ్రీనివాస కిడ్నీ అండ్ మెటర్నటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ఏ. రాంప్రసాద్ రెడ్డి



విశ్వంభర, హనుమకొండః నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2007లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీని ప్రారంభించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పెండింగ్ బిల్లు సకాలంలో చెల్లించారని శ్రీనివాస కిడ్నీ అండ్ మెటర్నటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ఏ. రాంప్రసాద్ రెడ్డి, యూరాలజిస్ట్ అండ్ ఎండ్రాలజిస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ 10 సంవ త్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన ఆరోగ్యశ్రీ బకాయిలు వేల కోట్లలో పేరుకుపోయాయి అన్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వంతో చర్చలు జరిపినప్పుడు నాటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిలను వాయిదాల పద్ధతిలో చెల్లిస్తామని హామీలు ఇచ్చారని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో ఎన్నో వ్యయ ప్రయాసాలు పడి వైద్య సేవలు కొనసాగిస్తూ వచ్చామని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి తరుణములో ప్రభుత్వాలు మారిపోయి తమ సమస్యలు మళ్లీ మొదటి దశలో చేరుకున్నట్లు తెలిపారు. వీటి పైన కమిటీలు చర్చించి ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహకు జిల్లా ఆసుపత్రుల డాక్టర్ల యాజమాన్యం బృందం గత సంవత్సరం మార్చిలో కలిసి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. దానిపై సానుకూలంగా స్పందించిన మంత్రి ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తామని తెలిపారు. మంత్రి చెప్పిన వ్యాఖ్యలను అనుసరిస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సేవలను కొనసాగిస్తూ వచ్చామని తెలిపారు. ప్రభుత్వం చెప్పిన విధంగానే గడువు ముగిసినప్పటికీ తాము వైద్య సేవలను కొనసాగించలేమని డాక్టర్ రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. జిల్లాలోని ఆసుపత్రుల యాజమాన్యం సమావేశం ఏర్పాటు చేసుకొని ఒక నిర్ణయానికి వచ్చామని ఈనెల 31 తారీకు లోపు రాజీవ్ ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో సేవలను కొనసాగించలేమని అల్టిమేట్ జారి చేశారు.

**వెండర్స్ ల ఇబ్బందులు చూడలేకపోతున్నాం..**

గడిచిన కొన్ని నెలల నుండి ప్రభుత్వము నుండి ఎలాంటి బకాయిలు విడుదల కాకపోవడమే ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి అన్నారు. ఆసుపత్రుల నిర్వాహకంలో భాగస్వాములైన వివిధ రకాల వెండర్స్ ఆర్థిక ఇబ్బందులతో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. అల్టిమేట్ గా వాటి ప్రభావం ఆస్పత్రుల యాజమాన్యంపై ఒత్తిడి పెరిగి వైద్య సేవలకు అంతరాయం ఏర్పడే పరిస్థితి ఉత్పన్నమైందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు సరైన సమయంలో స్పందించకపోవడమే సమస్యగా మారిందన్నారు. సంబంధిత వైద్యశాఖ మంత్రి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రంలో ఉన్న ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే విడుదల చేసే ప్రక్రియను ప్రారంభించాలని ఆయన ఆకాంక్షించారు. లేనిపక్షంలో ఎక్కడికక్కడే వైద్య సేవలు నిలిచిపోతాయని తద్వారా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.

**ముందస్తు హెచ్చరికలను ప్రజలు గమనించాలి..**

పేరుకుపోయిన వేల కోట్ల రాజీవ్ ఆరోగ్యశ్రీ బకాయిలను విడుదల చేయకపోవడం వల్ల ఆర్థిక సంక్షోభంతో ఆసుపత్రుల యాజమాన్యం కొట్టుమిట్టాడుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ సేవలను నమ్ముకొని వస్తున్న రోగులకు ప్రత్యాన్మాయ మార్గాలను చూసుకోవాలని డాక్టర్ రాంప్రసాద్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ కాలయాపనతో తాము వైద్య సేవలను కొనసాగించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ రోగులు, వారి బంధువులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి పెండింగ్ బకాయిల విడుదల అంశాన్ని ప్రస్తావించి ఆ దిశగా కార్యచరణ మొదలు పెడితే తాము వైద్య సేవలు కొనసాగించేందుకు అనుకూలంగా ఉన్నట్లు ప్రకటించారు.

## పీర్జాదీగూడలో ఫస్ట్ లెర్న్ అకాడమీ ప్రారంభం



విశ్వంభర, పీర్జాదీగూడ: హైదరాబాద్ లోని అతిపెద్ద ట్యూషన్ బ్రాండ్ ఫస్ట్ లెర్న్ అకాడమీ ఇప్పుడు పీర్జాదీగూడలో ప్రారంభమైంది. ఇందిరానగర్ కాలనీలోని సాయినగర్ సంస్కార్..ది లైఫ్ స్కూల్ సౌజన్యంతో ..ఆ పాఠశాల ప్రాంగణంలో గురువారం దీనిని లాంఛనంగా ప్రారంభించారు. ఒకటవ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకుహాహాఉన్నహాహాలెర్నింగ్ గ్యాప్స్ నుపరిష్కరించడానికి ఆర్ సి ఆర్ అనే వినూత్న బోధన పద్ధతి ద్వారా ప్రతి విద్యార్థి మీద ప్రత్యేక దృష్టి సారించేలా ఫస్ట్ లెర్న్ అకాడమీతరగతులు నిర్వహిస్తుంది. సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8 గంటలవరకు అత్యంత సురక్షిత వాతావరణంలో ఫస్ట్‌లెర్న్ అకాడమీ ట్యూషన్ తరగతులు నిర్వహిస్తుంది.హాహాప్రతిరోజు విద్యార్థులకు ఏం నేర్పించింది, విద్యార్థులు ఎంతవరకు నేర్చుకోగలిగారో తల్లిదం డ్రులకు ప్రత్యేక యాప్ ద్వారా ఫీడ్ బ్యాక్‌హాఅందుతుంది. తల్లిదండ్రులు కూడా తమ ఫీడ్ బ్యాక్ ను ఎప్పటికప్పుడు ఈ యాప్ ద్వారా టీచర్లకు పంపించవచ్చు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ లెర్న్ అకాడమీ సీఈవోహాహాఉదయ్ కొండ్లె,చీఫ్ మెంటార్‌హాహాతిలక్, జనరల్ మేనేజర్ రూబీ, సంస్కార్ ది లైఫ్ స్కూల్స్ గ్రూప్ ప్రెసిడెంట్ అరుణా సింగ్, సంస్కార్ స్కూల్ పీర్జాదీగూడ క్యాంపస్ కో ఆర్డినేటర్, ఇన్చార్జి వైఎస్ఆర్ రాజేశ్వరి, ఫస్ట్ లెర్న్ అకాడమీ పీర్జాదీగూడ ఫ్రాంచైజీ అధిపతి రావికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి సరిపడా యూరియా అందించాలిః తాటికొండ సీతయ్య



విశ్వంభర, తుంగతుర్తిః రైతులు వరి నాట్లు వేసుకొని యూరియా కోసం పడిగాపులు పడే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం లో దాపురించిందని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం లో రైతాంగానికి కావలసినంత యూరియా సరఫరా జరిగిందని నేడు కేంద్ర.. రాష్ట్ర.. ప్రభుత్వాలా వైఫల్యం వలన రైతాంగానికి వరి నాట్లకు.. పత్తి చేలకు సరిపడా దొరకడం లేదని అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో రైతు సేవా సహకార సంఘం. వద్ద రైతులతో కలిసి సీఈఓ యాదగిరికి మేమోరాండం అందించి మాట్లాడారు.మండల నాయకులు దొంగరి శ్రీనివాస్. గాజుల యాదగిరి, గుండగాని దుర్గయ్య, బోయిని భాస్కర్, కొండగడుపుల నాగయ్య, ఉప్పుల నాగమల్లు, పూర్ణ నాయక్, శ్రీను నాయక్, శంకర్ నాయక్, గోపగాని వెంకన్న, రాములు నాయక్,మన్నూరు పోతారాజు. ప్రవీణ్, కడారి దాసు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



విశ్వంభర, కాచిగూడ: స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఈ నెల 31వ తేదీన రవీంద్రభారతిలో నిర్వహించనున్న బీసీ యుద్ధభేరి పోస్టర్ను గురువారం బీజేపీ సీనియర్ నేత, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర ప్రధానకార్యదర్శి తంగెళ్లమూడి నందగోపాల్, జోషి రాఘవ, మాణిక్ ప్రభు యాదవ్, భరత్ గౌడ్, ఓబీసీ సీనియర్ నేత గోపిశెట్టి ప్రమోద్,పాల్గొన్నారు.

## పని ఒత్తిడి తగ్గించడంలో క్రీడల పాత్ర కీలకం




విశ్వంభర, హైదరాబాద్ః జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలలో భాగంగా హైదరాబాదు ఎల్‌బీ స్టేడియంలో ఉద్యోగుల క్రీడా పోటీలను గురువారం రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఉద్యోగుల పని ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యవంతమైన జీవనశైలికి క్రీడలు దోహదం చేస్తాయని ఆయన అన్నారు. క్రీడా విధానంలో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించామన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని వర్గాలకు క్రీడలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తోందని తెలిపారు. నేడు గచ్చిబౌలిలోని హాకీ స్టేడియంలో ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ప్రతిభావంతులైన క్రీడాకారులను సన్మానిస్తామని అన్నాడు. గురువారం జరిగిన కార్యక్రమంలో అధికారులతో పాటు ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణ సాధనే బాపూజీ ఆశయం

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం

## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు కుల సంఘాల మద్దతు

విశ్వంభర, పెద్ద అంబర్ పేట్ : సామాజిక తెలంగాణ లక్ష్యంగా బహుజనుల కోసం పోరాటం చేసిన మహోన్నతుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అన్నారు. తెలంగాణ బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, ప్రధాన కార్యదర్శి పెద్ది జగదీష్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తాలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకై చేపడుతున్న కార్యక్రమాలకు బీసీ సంఘాల నేతలు, కుల సంఘాలు మద్దతు ప్రకటిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెద్ద అంబర్ పేట్ లో బాపూజీ విగ్రహన్నీ తయారు చేస్తున్న ప్రాంతాన్నీ బీసీ నేతలు సందర్శించారు. ఈ సందర్శనకు గుజ్జ సత్యం హాజరై మాట్లాడుతూ బాపూజీ విగ్రహాన్ని పరిశీలించి తయారు చేస్తున్న శిల్పి ఈశ్వరా చారి కి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అలాగే బహుజనుల రాజ్యాధికారం కోసం తన చివరి శ్వాస వరకు పోరాటం చేసిన యోధుడు అని అన్నారు. బీసీ ఉద్యమం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు నేడు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ను కదిలిస్తున్నాయి. ఈ బీసీ ఉద్యమాన్ని ఇక రానున్న రోజుల్లో ఉధృతం చేసి బీసీల రాజ్యాధికారం కళను సాకారం చేసుకుంటామని అన్నారు. బాపూజీ ఆశయాన్ని సాధించి తీరుతామని అన్నారు. అఖిల భారత పద్మశాలీ రాజకీయ విభాగం ప్రెసిడెంట్ , చేనేత ఇంచార్జి , నేతన్న యాత్ర నిర్వాహకులు బొల్ల శివ శంకర్ , బీసీ యునైటెడ్ ఫ్రంట్ ప్రెసిడెంట్ రాఘవేందర్ గౌడ్, బీసీ ఇంటెలెక్చువల్ ఫోరమ్ కో ఆర్డినేటర్ కేవీ గౌడ్ , బీసీ యునైటెడ్ ఫ్రంట్ జనరల్ సెక్రటరీ వాసు కె యాదవ్ , విశ్వ కర్మ అధ్యక్షులు కౌలే జగన్నాధం , తెలంగాణ దళిత సమితి ఫౌండర్ పాల్వాయి వేణు పలువురు



వక్తలు మాట్లాడుతూ బడుగులు ఏకం కావాలి , బలహీన వర్గాలను కలుపుకొని రాజ్యాధికారం దిశగా అడుగులు వేసి వారి ఆశయ సాధనకు కృషి చేయాలనీ అన్నారు. చేతి వృత్తులను ఏకం చేసి ఒక్క తాటిపై తీసుకొచ్చి సహకార సంఘాల ద్వారా వారికి ఒక భవిష్యత్తును కల్పించారని అలంటి మహనీయుడి విగ్రహం కేవలం ఇక్కడే కాదు రాష్టంలోని అన్ని ప్రాంతాలలో బాపూజీ విగ్రహ ఏర్పాటుకు పూనుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని చేపడుతున్న తెలంగాణ బీసీ కులాల సమన్వయ వేదిక బొమ్మ రఘురాం నేత , పెద్ది జగదీశ్ సభ్యులకు మనమంతా మద్దతు పలుకుతూ అన్ని విధాలుగా చేదోడు వాదోడుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెల్ల నరేందర్ నేత, బొమ్మ దశరథ , బండారి ప్రసాద్, వెంకటేష్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆర్చరీ విజేత చికితకు ఘన స్వాగతం



విశ్వంభర, హైదరాబాద్ః కెనడాలోని విన్నిపెగ్‌లో జరిగిన టోర్నమెంట్‌లో ప్రపంచఆర్చరీ యూత్ ఛాంపియన్‌షిప్స్‌లో ఇండియా తరఫున తెలంగాణ ముద్దుబిడ్డ చికిత చరిత్ర సృష్టించింది. ఆమెను క్రీడ శాఖా మంత్రి వాకిటి శ్రీహరి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమ ణరావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అభినందించారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన చికిత తానిపర్తి... ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపి యన్‌షిప్స్‌లో అండర్-21 మహిళల విభాగంలో స్వర్ణ పతకం సాధించింది. విశ్వవేదికలపైనే దేశపతాకాన్ని రెపరెపలాడించిన చికిత కు శంషాబాద్ ఎయిర్ పోర్టు వద్ద పెద్ద ఎత్తున క్రీడాకారులు స్వాగతం పలికారు.

# భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాలపై ప్రాథమిక నివేదికను సమర్పించాలి

## వివిధ శాఖల కార్యదర్శులతో టెలీ కాన్ఫరెన్స్ లో సి.ఎస్ రామ కృష్ణారావు

విశ్వంభర, హైదరాబాద్ :రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు సంబంధిత శాఖల కార్యదర్శులను ఆదేశించారు. రాష్ట్రంలో గత కొద్దీ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలవలన జరిగిన నష్టాలపై వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో నేడు సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, వికాస్ రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు రాహుల్ బొజ్జ, రఘునందన్ రావు, శ్రీధర్ , పోలీస్ శాఖ డీజీపీ మరియు అడిషనల్ డీజీ మహేష్ భగవత్ తదితర ఉన్నతాధికారులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రధానంగా నిర్మల్, కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల జిల్లాలు అధికంగా నష్టాన్ని చవి చూశాయని, వీటితో పాటు ఇతర జిల్లాల్లో కూడా గణనీయమైన నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ నష్టాలకు సంబంధించి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలన్నారు. ఈ ప్రాథమిక నివేదికలతో పాటు జరిగిన నష్టాలను తెలియచేసే ఫోటోలు,వీడియో క్లిప్పింగులు, పత్రిక క్లిప్పింగులు



కూడా జతపర్చాలని సి.ఎస్ పేర్కొన్నారు. వివిధ శాఖల కార్యదర్శులు, సంబంధిత జిల్లా కలెక్టర్లు నష్టాలపై పంపిన ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, చెరువులు, విద్యుత్ లైన్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని రామకృష్ణారావు ఆదేశించారు. వర్షాలు మరికొన్ని రోజులు వచ్చే అవకాశం ఉన్నందున మరింత అప్రమత్తతతో ఉండాలని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు నిబంధనలను అనుసరించి ఎక్స్ -గ్రేషియా ను అందచేయాలని అన్నారు. ముఖ్యమంత్రి పూర్తి స్థాయిలో సమీక్షించ నున్నందున సంబంధిత శాఖలన్ని వివరాలతో, తీసుకున్న చర్యల నివేదికలతో సిద్ధంగా ఉండాలని కోరారు.

## బిహార్‌లోకి చొరబడిన జైషే ఉగ్రవాదులు..

### ఎన్నికల ముందు రాష్ట్రంలో హైఅలర్ట్



విశ్వంభర, పాట్నా: మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌లో ఉగ్ర కలకలం రేగింది. రాష్ట్రంలోకి ముగ్గురు జైషే మహ్మద్ ఉగ్రవాదులు చొరబడినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో బిహార్ పోలీసు హెడ్ క్వార్టర్స్ గురువారం రాష్ట్రవ్యాప్తంగా హై అలర్ట్ జారీ చేసింది. ఉగ్రవాదుల ఫొటోలు, వివరాలను విడుదల చేసింది. వీరు నేపాల్ మీదుగా బిహార్ చేరుకున్నట్లు సీనియర్ అధికారులు వెల్లడించారు. ఉగ్రవాదులను హస్నైన్ అలీ (రావల్పిండి), ఆదిల్ హుస్సేన్ (ఉమర్‌కోట్), మహ్మద్ ఉస్మాన్ (బహవల్‌పూర్)గా గుర్తించారు. వీరంతా పాక్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న జైషే మహ్మద్ ముఠా సభ్యులని బిహార్ పోలీసులు వెల్లడించారు. ఆగస్టు రెండోవారంలో వీరు కాఠ్‌మాండూ చేరుకుని, గతవారం బిహార్‌లోకి చొరబడ్డారని నిఘా వర్గాలు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే వీరి ఫొటోలు, ఇతర వివరాలను సరిహద్దు జిల్లాల పోలీసులకు పంపించారు. ఈ ప్రాంతాల్లో నిఘా పెంచాలని, అనుమానాస్పదంగా ఎవరైనా కన్పిస్తే తక్షణమే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ ఏడాది చివర్లో బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఈ పరిణామం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తుతం ఈ రాష్ట్రంలోనే పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో బిహార్ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. నేపాల్‌తో సరిహద్దు ఉన్న జిల్లాలతో పాటు సీమాంచల్ ప్రాంతంలో భద్రతను పెంచారు. రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, రద్దీ ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. చెక్ పోస్టుల వద్ద పెట్రోలింగ్‌ను పెంచారు. ఈ ఏడాది మే నెలలోనూ బిహార్‌లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను నిఘా వర్గాలు గుర్తించాయి. కేవలం 20 రోజుల వ్యవధిలోనే 18 మంది కొత్తవారు రాష్ట్రానికి వచ్చినట్లు తెలియడంతో పోలీసులు గాలింపు చేపట్టారు. కొందరిని అరెస్టు చేయగా.. నిందితుల్లో ఒకడు ఖలిస్థానీ అనుకూలుడని తెలిసింది. ఈ రాష్ట్రం 729 కిలోమీటర్ల మేర నేపాల్‌తో సరిహద్దు పంచుకుంటోంది. దీంతో అక్రమ చొరబాట్లకు హాట్‌స్పాట్‌గా మారుతోంది.

## అలాస్కాలో కూలిన ఎఫ్-35 జెట్ విమానం

అమెరికా వైమానిక దళానికి చెందిన ఎఫ్-35 జెట్ విమానం కూలిపోయింది. అలాస్కా రన్‌వేపై కూలిపోయింది. సాంకేతిక లోపాన్ని గుర్తించిన పైలట్ వెంటనే పారాచూట్ ఉపయోగించి సురక్షితంగా నేలపైకి రాగా.. విమానం మాత్రం కింద పడిపోయి పేలిపోయింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఎఫ్-35 జెట్ విమానం టేకాఫ్ అయిన వెంటనే సాంకేతిక లోపాన్ని పైలట్ గుర్తించాడు. ముక్కు, ప్రధాన ల్యాండింగ్ గేర్లలో హైడ్రాలిక్ లైన్లలో మంచు పేరుకుపోయింది. దీంతో విమానం సరిగ్గా పని చేయడం లేదు. దీంతో ల్యాండింగ్ గేర్‌ను వెనక్కి తీసుకోవడానికి ప్రయత్నించాడు.

# వాణిజ్యం ఇప్పుడో ఆయుధం

## టారిఫ్‌లపై రఘురాం రాజన్ కీలక వ్యాఖ్యలు



విశ్వంభర, నేషనల్ బ్యూరోః భారత్‌పై అమెరికా విధించిన అదనపు టారిఫ్‌లు కేవలం ట్రేడ్ టూల్ మాత్రమే కాదని రిజర్వ్ బ్యాంక్ ఇండియా మాజీ గవర్నర్ రఘురాం రాజన్ అన్నారు. రాజకీయ, ఆర్థిక శక్తిగా ఎదిగేందుకే ట్రంప్ ఈ సుంకాల భారం మోపుతున్నారని అభిప్రాయపడ్డారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన టారిఫ్‌ల అంశంపై స్పందించారు."టారిఫ్‌ల భారం భారత్‌కు ఓ మేలుకొలుపు లాంటిది. ఏ దేశంపైనా విస్తృతంగా ఆధారపడకూడదు. యూఎస్‌తో వాణిజ్యం కొనసాగిస్తూనే ఐరోపా, ఆఫ్రికా వంటి దేశాలపైనా దృష్టి సారించాలి. ఈ రోజుల్లో వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక అవసరాలు యుద్ధానికి ఆయుధాలుగా మారుతున్నాయి. వీటిపట్ల న్యూదిల్లీ జాగ్రత్తగా వ్యవహరించాలి. వృద్ధికి ఊతమిచ్చే, యువతకు ఉపాధి కల్పించే సంస్కరణలను తీసుకురావాలి" అని సూచించారు. ట్రంప్ టారిఫ్‌లు విధించేందుకు అనేక కారణాలు ఉన్నాయని రాజన్ అన్నారు. "కరెంటు ఖాతా లోటు, ద్రవ్య లోటు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని అమెరికాను ఇతర దేశాలు వాడుకుంటున్నాయని ట్రంప్ భావిస్తున్నారు. కానీ, చౌక ధరకు వస్తువులను దిగుమతి చేసుకుంటున్నందుకు అమెరికా వినియోగదారులే ప్రయోజనం పొందుతున్నారన్న విషయాన్ని మర్చిపోయారేమో. ఇక, ఈ సుంకాలను ఆయన ఇతర దేశాలపై పన్నులుగా పరిగణిస్తున్నారు. తద్వారా అమెరికాకు ఆదాయం సమకూరుతుందని ఆలోచిస్తున్నారు. అయితే, దీని వల్ల సొంత ప్రజలకే నష్టం జరుగుతుందన్న విషయాన్ని గుర్తించట్లేదు. సైనిక శక్తిని ఉపయోగించలేని సందర్భాల్లో టారిఫ్‌లను తమ బలప్రయోగం కోసం ట్రంప్ వినియోగించుకుంటున్నారు" అని రాజన్ పేర్కొన్నారు.

# పండుగలలో విస్తృతమైన పెట్టుబడిదారి వ్యవస్థ ఆధిపత్యం



గతంలో లేని ప్రాధాన్యత జాతీయ ఉద్యమ సందర్భంగా బాలగంగాధర్ తిలక్ నినాదం మూలంగా వినాయక చవితి విస్తృతం అయ్యింది. ఒకప్పుడు నగరాలకు వ్యాపారులకు సంపన్నులకు మాత్రమే పరిమితమైన గణేష్ నిమజ్జనం గత 30 సంవత్సరాల నుండి దేశవ్యాప్తమైంది. అన్ని వర్గాలు అన్ని కులాలు ఈ పండుగలో పాల్గొంటున్నాయి. అన్ని ఆటలను వెనుక్కు నెట్టేసి క్రికెట్ ఆట ఆధిపత్యం వహించినట్టుగా హిందువుల పండుగలను అన్నింటిని నెట్టివేసి వినాయక చవితి పండుగ విస్తృతమైంది. భూస్వామ్య వ్యవస్థ బలంగా కొనసాగిన కాలంలో పండుగల పట్ల పవిత్రత దైవభక్తి ఎక్కువ. కానీ గత కొన్ని సంవత్సరాలుగా వినాయకుని పండుగ అంటే త్రాగుడు, డ్యాన్సులతో వెర్రి తలలు వేస్తూ పెట్టుబడి దారి సంస్కృతి విస్తృతమైంది. వాయు కాలుష్యం, ధ్వనికాలుష్యం, నీరు కాలుష్యం పెరిగిపోయి మానవ సమాజానికి తీవ్రమైన గుదిబండగా మారుతున్నది. ప్రజల ఆరోగ్యాలపై, ట్రాన్స్ పోర్టింగ్‌పై ప్రభావం చూపుతున్నది. అన్ని రకాల వ్యవస్థల అస్తవ్యస్తతకు, సంపద నాశనానికి కారణాలు అవుతున్నది.

వినాయక చవితి కార్యక్రమాలలో సాధారణ ప్రజలు విస్తృతంగా పాల్గొంటున్నప్పటికీ బ్రాహ్మణ పూజారులు, పెట్టుబడి దారి వ్యాపార వర్గాల మీడియా, రాజకీయ నాయకుల ప్రోత్సాహం కీలకమైనది. ప్రజల వెనుకబాటుతనాన్ని ఈ వర్గాలు వాడుకుంటున్నాయి.

**దేవుడు,దయ్యాలు వున్నయా?..**

దేవుడు ఏ ప్రాణిని పుట్టించడం చంపడం భ్రమ మాత్రమే తప్ప భౌతి కమైనది కాదు. కానీ మనిషి ప్రాణం లేని రాతి బొమ్మకు జన్మ దినాలు పెండ్లి దినాలు లెక్కలేనన్నిసార్లు చేస్తూ కల్పనా ప్రపంచంలో మునిగి తేలడం జరుగుతున్నది. ప్రతి కల్పిత కథ సైతం ఒక ఆర్థిక పునాది నుండి అల్లబడిన సాంస్కృతిక భావజాలమే. ఎలాంటి ఆర్థిక పునాది లేకుండా దాని కదే సాంస్కృతిక భావజాలం ఆకాశం నుండి ఊడి పడదు.సింధు నాగరికత ధ్వంసమైన తర్వాత క్రీస్తుపూర్వం 1500 సంవత్సరాల క్రితం చాతుర్వర్ణ వ్యవస్థ ద్వారా పాలకవర్గాలైన క్షత్రియ బ్రాహ్మణులు శూద్రులపై కొనసాగించిన శ్రమ దోపిడి ,అణిచివేత వివక్షతలను కొనసాగించడానికి మాత్రమే వేదాలు రచించ బడినాయి. ఆర్థిక దోపిడిని రక్షించుకోవడానికి సైన్యం రాజ్యాంగం మతం జైళ్ళు కోర్టులు ఆవిర్భవించినవి. చాతుర్ వర్ణ వ్యవస్థ రూపంలో ఉన్న బానిస వ్యవస్థకు వ్యతిరేకంగా చార్వాకులు పోరాటాన్ని కొనసాగించారు. ఈ క్రమంలోనే బౌద్ధమతం జైన మతం ఆవిర్భవించినాయి. బౌద్ధ మతానికి కౌంటర్‌గా రామాయణం మహాభారతం వగైరా కల్పిత కథలు రచించబడినవి. ఆనాటి నుండి ఈ కల్పిత కథలకు అనేక కల్పనలు జోడించబడినవి. ఒకకవి, ఒక శిల్పాకారుడు, ఒక సినిమా డైరెక్టర్ ఏ రకంగానైనా తన కాలంలోని విషయాల ఆధారంగా పురాణాలకు లంకె కలపవచ్చు. ఈ మధ్యకాలంలో వచ్చిన కలికి సినిమా అలాంటిదే . మనిషికి సత్యాలు చేదుగా వుంటే, అనేక వైరుధ్యాలతో కూడిన కల్పనలు రంజుగా తీయగా మత్తుగా ఉంటాయి. కారల్ మార్క్స్ "మతం మత్తు మందు" అన్నాడు.

**ప్రాణులే దైవాన్ని సృష్టించారు..**

అనంతకోటి జీవరాశుల్లో ఒక శాతం కూడా లేని మనిషి తప్ప, మరే ప్రాణీ దేవుడ్ని గానీ, మతాన్ని గానీ ఖాతరు చెయ్యవు!అంటే మతం అనేది స్పష్టంగా మనిషి తాలూకూ బిజినెస్ మాత్రమే. మానవుడే దేవుడిని సృష్టించుకున్నాడు. దోపిడి వర్గాల సృష్టి మతం. ఆ మతాలు కోట్ల దేవతలను సృష్టించినారు."ప్రకృతితో సాగించిన యుద్ధంలో ఆదిమానవుడి వెనుక బాటుతనం అసమర్థత దేవుళ్ళు దయ్యాలు మంత్ర తంత్రాల లాంటి వాటిపై విశ్వాసానికి దారితీసింది "లెనిన్.

**దోపిడి వర్గాలే మత సృష్టికర్తలు..**

వర్గ సమాజం ఏర్పడినప్పటి నుండి వివిధ సమాజాలలో పాలకులు అయిన బానిస యజమానులు భూస్వాములు నేడు పెట్టుబడిదారులు అధిక సంఖ్యకులైన శ్రామిక వర్గ ప్రజల పై దోపిడిని అణిచివేతను కొనసాగించడానికి మతాన్ని ఉపయోగించుకుంటున్నారు. ఆ మత భావజాలమే లేకపోతే అధిక సంఖ్యకులైన శ్రమజీవులు అల్ప సంఖ్యకు లైన దోపిడి వర్గాలను నిర్మూలించగలిగేవి.నేటి పెట్టుబడిదారీ వ్యవస్థలో గుళ్ళు మసీదులు చర్చిలు పూర్తి వ్యాపార ప్రయోజనాలతో విస్తరిస్తున్నాయి. వ్యాపారానికి తోడు రాజకీయ ప్రయోజనాలు బలంగా అభివృద్ధి అయినాయి. ఫ్యూడల్ సమాజంతో పోలిస్తే పెట్టుబడిదారీ వ్యవస్థ 20 రెట్లు అధికంగా మత, కుల భావోద్వేగాలను రగిలిస్తున్నవి. వీరికి ప్రజల ఆరోగ్యాల పట్ల పర్యావరణ పట్ల విషపూరిత సంస్కృతి పట్ల ఎలాంటి నీతి నియమాలు లేవు.

**మతం పట్ల భౌతిక వాదులు..**

వర్గ సమాజ ప్రారంభంలోనే చార్వాకులు దైవ భావనకు వ్యతిరేకంగా భౌతిక వాదంతో గొప్ప వర్గ పోరాటం చేసిన చరిత్ర ఉంది . భారతదేశంలో ఆనాటి నుండి నేటి వరకు భౌతిక వాదులు బావ వాదానికి వ్యతిరేకంగా సంఘర్షణ కొనసాగిస్తున్నారు. నేటి ఆధునిక సామాజిక సిద్ధాంతమైన మార్క్సిజం భావవాదానికి వ్యతిరేక సంఘర్షణలో ముఖ్యపాత్ర వహిస్తున్నది.

మత భావాలను వ్యతిరేకించడంలో హేతువాదులు, నాస్తిక వాదులు కమ్యూనిస్టుల కృషి ప్రధానంగా కొనసాగుతున్నది. కానీ వీరిలో కొంతమంది గుంపులో గోవిందగా బతుకుతున్నారు .ప్రజల విశ్వాసాలను గౌరవించాలనే పేరుతో ఏదో ఒక మేరకు మతాచారాలను కొనసాగించేవారు ప్రజలకు శాస్త్రీయమైన అవగాహన పేరుతో సిపిఐ నాయకుడు నారాయణ లాగా మాట్లాడితే నవ్వుల పాలవుతారు. ద్వంద్వ ప్రవృత్తి అవకాశవాదం అవుతుంది.భౌతిక వాదులు అనుకునే వారు ఎవరైనా ప్రతి విషయంలో ప్రతి సందర్భంలో భౌతిక వాద దృక్పథంతోనే ఉండాలి. తమ ఆచరణ జీవితమంతా మత ఆచారాల పట్ల వ్యతిరేకంగానే ఉండాలి.మత భావజాలానికి వ్యతిరేకంగా పోరాడడం అంటే పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా జరిపే పోరాటం ద్వారా మాత్రమే ప్రజలను నిరంతరం చైతన్యవంతం చేయవలసి ఉంటుంది.



జంపన్న -డెమొక్రటిక్ సోషలిస్ట్

# దృఢమైన ప్రతిపక్ష నేతగా తయారయిన రాహుల్ గాంధీ



అర్జెంటీనా కమ్యూనిస్టు నేత చేగువేరా తన ఫ్రెండ్ ఆల్బర్ట్ తో కలిసి 1951లో లాటిన్ అమెరికా దేశాలన్నీ బైక్ పై తిరిగాడు దాదాపు 80 00 కిలోమీటర్లు తిరిగి ఈ యాత్రలో పేదరికం అంటే ఏమిటి ఎలా ఉంటుందో తెలుసుకున్నాడు అలాగే వ్యవసాయం రైతుల కష్టాలను తెలుసుకున్నాడు ఈయాత్రలో తాను తెలుసుకున్న విషయాలను డైరీ లో రాసుకున్నాడు. 2004లో ఒక ఫిలిం కూడా వచ్చింది.ఆ సినిమా పేరు "మోటర్ సైకిల్ డైరీస్. రాహుల్‌గాంధీ "ఓట్ అధికార్ యాత్ర "ఓట్ చోర్ గద్దిచోడ్ నినాదం రాహుల్‌గాంధీ బైక్ ర్యాలీ చేస్తున్నాడు. దీనికి యువత బ్రహ్మరథం పడుతున్నారు.ప్రజలు బీజేపీ అజెండా ప్రధాని మోడీ అసమర్ధ పాలన మీద గుస్సా తో గుర్రుగా ఉన్నారనడానికి ఈ యాత్రకు వస్తున్న లక్షలాది జనమే సాక్ష్యం. భారతదేశంలో 22 కోట్ల మోటార్ బైకులు, 5 కోట్ల స్కూటర్లు, 5 కోట్ల కార్లు ఉన్నాయి. దేశ జనాభాలో 15 నుండి 29 సంవత్సరాలవయసు గల యూత్ 42 కోట్లు ఉన్నారు వారి శాతం 29%. 18 నుండి 35 వయసులోపు 60 కోట్ల మంది యువకులు ఉన్నారు ఇప్పుడు "నయా యూత్ కు మోటార్ సైకిల్ సింబాలిక్"

బీహార్లో రాహుల్ గాంధీ తలపెట్టిన మోటార్ బైక్ ర్యాలీలో ఎక్కువ శాతం యువకులే కనబడుతున్నారు. మొదట రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు తలపెట్టిన పాదయాత్ర రెండోసారి తలపెట్టిన పాదయాత్ర మరియు అక్కడక్కడ వాహనం ఉపయోగించాడు. ఇది మణిపూర్ నుండి బొంబాయి వరకు సాగింది ఇప్పుడు బీహార్లో జరుగుతున్న యాత్ర దీనికి భిన్నంగా ఉంది రాహుల్ గాంధీ యాత్ర నడకలో మహాత్మా గాంధీ కనిపిస్తున్నాడు బైక్ ర్యాలీలో క్యూబా కమ్యూనిస్టు నాయకుడు కనిపిస్తున్నాడు. "రాహుల్ గాంధీ ఇప్పుడు మహత్మ గాంధీ చేగువేరా మిక్స్" ఇప్పుడు బీహార్లో జరుగుతున్న ర్యాలీలో యూత్ ఎక్కువ రాహుల్ వెంబడి పరిగెడుతున్నారు వీరు సైలెంట్ ఓటర్లు అలాగే రాహుల్ గాంధీతో నడుస్తున్న ఇండియా కూటమిలో ఉన్న నేతలు అఖిలేష్ యాదవ్,తేజస్వి యాదవ్, అభిషేక్ బెనర్జీ, ఆదిత్య ఠాకూర్, ఉదయనిధి స్టాలిన్,రేవంత్ రెడ్డి పక్కా యూత్.రాహుల్ గాంధీ పాదయాత్ర ట్రెండును పూర్తిగా మార్చి వేశారు యుద్ధ సామాగ్రిని, ఆయుధాలను పూర్తిగా మార్చేశారు. ఇప్పుడు రాహుల్ గాంధీ చేస్తున్న యాత్ర "ఇమేజ్ మేక్ ఓవర్ "యాత్ర కాదు ఇది "పొలిటికల్ మేక్ ఓవర్" యాత్ర అతని ఆహారం, ఆహార్యం ధరిస్తున్న టీ షర్ట్ చెప్పుల్ నడుపుతున్న బైక్ హెల్మెట్ ను చూస్తే "హి ఇస్ రిప్రజెంటింగ్ యూత్ ఆఫ్ ద కంట్రీ" రాహుల్ గాంధీ నడుపుతున్న బైక్ లో దాగి ఉన్న సందేశాలు చాలా ఉన్నాయి.. మోటార్ బైకులో (అమెరికా హార్లీ డేవిడ్సన్ బైక్ ఉంది. ఇండియాలో హర్లీ డేవిడ్ సన్ బైక్ ధర 18 లక్షల నుండి 40 లక్షల ఉంది) అందులో పెరుగుతున్న పెట్రోల్ ధర దాగి ఉంది.అలాగే అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ ఉన్నాడు ఇప్పుడు ప్రపంచము మార్పు దిశగా ప్రయాణం చేస్తుంది సృష్టి కూడా ప్రతిక్షణం మార్పుకు గురవుతుంది. పర్యావరణంలో కానీ సూర్యుని భ్రమణంలో కానీ భూ భ్రమణంలో కానీ మార్పులు వస్తూనే ఉంటాయి. భారతదేశం అంటే హిందూయిజం ఫండమెంటలిజం క్యాస్ట్ ఇజం అనే గుర్తింపు ఉంది ఇప్పుడు మెల్లమెల్లగా పలు మార్పులకు దారులు పడ్డాయి. అడుగులు పడ్డాయి కానీ అది ఎంతకాలం పడుతుందో తెలియదు మహాత్మా గాంధీ 1915 లో లండన్ నుండి భారత్ కు వచ్చాడు.గాంధీజీ బారిష్టర్ సంపన్న కుటుంబానికి చెందినవాడు దోతి ధరించి ఐడెంటిఫై అయ్యాడు. గాంధీజీ మొదటగా గోపాలకృష్ణ గోఖలేని కలిశాడు సలహా అడిగాడు గాంధీజీకి గోపాలకృష్ణ గారు నీవు భారతదేశాన్ని అర్థం చేసుకోవాలంటే భారతయాత్ర చేయాలని సలహా యిచ్చాడు. ఇప్పుడు రాహుల్ గాంధీ అదే మార్గంలో నడుస్తున్నాడు. ఇప్పటికే రెండు పాదయాత్రలు చేసి ఇప్పుడు మూడవ మూడవ ఓటు అధికార యాత్ర చేస్తున్నాడు దేశాన్ని జయించాలంటే ముందు దేశ ప్రజల మనసును గెలుచుకోవాలి ఐడెంటిఫై కావాలి ఇతర పార్టీల నేతల అధికార బంగ్లాలలో, ఇళ్ల లో ప్రజల కు దొరకడం లేదు కానీ.. ఇప్పుడు రాహుల్ గాంధీ ప్రజలకు ఎక్కడంటే అక్కడ రోడ్లపై దొరుకుతుండు రాహుల్ గాంధీ ముత్తాత నెహ్రూ నానమ్మ ఇందిరాగాంధీ తన తండ్రి రాజీవ్ గాంధీ లు ప్రధానులుగా పనిచేశారు. రాహుల్ గాంధీ కామన్ మ్యాన్ ల నిగర్విగా కనిపిస్తాడు ఒకరోజు మోచి దుకాణంలో కనిపిస్తాడు. మరో రోజు రైల్వే రైల్వే కూలీగా కనిపిస్తాడు ఆ మరునాడు పొలాల్లో కనిపిస్తాడు ఈ దేశంలో మెజార్టీ ప్రజలైన బీసీల దళితుల, రైతుల, నిరుద్యోగుల సమస్యలను తెలుసుకుంటున్నాడు దేశానికి ఏం కావాలో ఏం చేయాలో నేర్చుకుంటున్నాడు. అదే ఏజెండాను అమలు కావాలని చేయాలని కోరుకుంటున్నాడు ప్రస్తుత ప్రభుత్వానికి డిమాండ్లు పెడుతున్నాడు వాటిని అమలయ్యే విధంగా పార్లమెంట్లో ఒత్తిడి తెచ్చాడు. బయట కూడా తెస్తున్నాడు. కులగణనను తాము అధికారం లోకి వస్తే చేస్తామని పార్లమెంటులో గట్టిగా చెప్పాడు. బయట కూడా చెబుతున్నాడు. ప్రజలు మెల్లమెల్లగా రాహుల్ గాంధీ మాటలను నమ్ముతున్నారు. ఓట్ చోరి ఎన్నికల సంఘం, ఈవీఎం లఅక్రమాలు, గోల్ మాల్ పై దేశ ప్రజలు ఏక కంఠం తో నినాదాలు చేస్తున్నారు రాహుల్ గాంధీ తన కాంగ్రెస్ పార్టీని పూర్తిగా తన ఎజెండాతో పనిచేసే విధంగా మార్చలేదు కానీ దేశ ప్రజలను తన వైపు తిప్పుకొని వారిని తన వెంట నడిచే విధంగా చేసుకున్నాడు ఒకప్పుడు రాహుల్ గాంధీతో అనుమానంతో అడుగులు వేసిన విపక్ష పార్టీలు కూడా ఇప్పుడు ఏమాత్రం సంకోచించకుండా రాహుల్ వెంట నిలుస్తున్నారు నడుస్తున్నారు. రాహుల్ గాంధీ ప్రస్తుతం అత్యంత సమర్థవంతమైన, దృఢమైన ప్రతిపక్ష నేతగా తయారయ్యాడు ఇందులో ఎలాంటి సందేహం లేదు.ఇప్పుడు రాహుల్ గాంధీకి తనకు అంటూ ఒక ప్రత్యేక నియోజకవర్గం ఏమిలేదు. తనకు భారత దేశమే ఒక నియోజకవర్గం.రాహుల్ గాంధీ ఇప్పుడే ప్రధాని అవుతాడని చెప్పలేము గాని భవిష్యత్తులో రాహుల్ గాంధీకి ప్రధాని అయ్యే అన్ని అవకాశాలు, అర్హతలు ఉన్నాయి.



-బీరయ్య యాదవ్
జాతీయ అధ్యక్షులు
నేటివ్ ఇండియన్స్ ఫోరమ్
9177757440


# నిష్పాక్షిక దృష్టితో చూడగలగడమే విమర్శ

విమర్శకు స్థాయి! అర్హత? అవసరమా?అవసరమే అని అంటున్నది లోకం.స్థాయి ఏమిటి? అర్హత ఏమిటి?అనే ప్రశ్నలు వేస్తే? వేసుకుంటే? అలాంటివి ఏమీ అవసరం లేదు.విషయాన్ని సరిగ్గా అర్థం చేసుకోగలితే,నిస్పాక్షికంగా ఆ విషయాన్ని చూడగలిగే పరిణతి ఉన్నట్లైతే,ఏ విషయాన్నైనా, ఎవరినైనా విమర్శించడానికి ి స్థాయి అర్హతలు ఉన్నట్లే లెక్క. నిజమైన అర్హత,స్థాయి అది మాత్రమే.అంతే తప్ప ఆయన/ఆమె చాలా పెద్ద/ఉన్నతమైన హోదాలో ఉన్నారు.ఉచితాసనంపై ఉన్నారు.కాబట్టి అలాంటి వారిపై విమర్శ చేయడానికి అదే స్థాయిలో ఉన్న వారు మాత్రమే అర్హులు అనే అహేతుక అభిప్రాయం ఒకటి బలంగా పాతుకుపోయి ఉన్నది. కూర్చున్న స్థానం,అనుభవిస్తున్న హోదా స్థాయి గౌరవాలనివ్వదు.కూర్చున్న స్థానం యొక్క విలువ, గౌరవం, మర్యాద, ఔన్నత్యం తదితరాలను సదరు కూర్చున్న వ్యక్తి ఏ మేరకు ఇనుమడింపజేశారు అనే విషయాలు అతడి స్థాయిని నిర్ణయించి నిర్ధారిస్తాయి. ఆ వ్యక్తి స్వభావం,ప్రవర్తనలు కూడా అతడి/ఆమె స్థాయిని నిర్ధారిస్తాయి. అంతే తప్ప కూర్చున్నది ఉన్నతాసనం కాబట్టి అతడు/ఆమెను గౌరవించి తీర వలసిందే అనేది అర్థం లేని వాదన మాత్రమే అవుతుంది. కాగా..నిజానికి విమర్శ అంటేనే ప్రతికూల ధోరణి అనే అభిప్రాయం ఒకటి బాగా ప్రబలిపోయి ఉన్నది.అంటే మంచిని ప్రశంసించడం, చెడును తెగడడం కదా. కానీ లోకంఅలా భావించడం లేదు. వ్యతిరేకించడం మాత్రమే విమర్శ అనే విస్తృత అభిప్రాయం కొనసాగు తున్నది.ఈ ధోరణి సరైంది ఎలా అవుతుంది? మంచి-చెడులను సమగ్రంగా బేరీజు, నిష్పాక్షిక దృష్టితో చూడగలగడం కదా. అదే విమర్శకు సరైనఅర్థం కదా. నిజానికి స్థాయి అనేది మానసికమైనది కదా.ఏమంటారు?




గండె గోవర్ధన్

# ఇదేమి మాయ కా(జా)లమో...?



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆ మధ్య ఓ నిరుపేద విద్యార్థిని లాప్ టాప్ కొనే ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఒక చిన్న స్మార్ట్ ఫోన్ సహాయంతో దాదాపు రూ. అర కోటి వేతనం పొందే ఉద్యోగం సాధించింది. హైదరాబాద్ కూకట్ పల్లిలో 10వ తరగతి చదువుతున్న ఓ 15 సంవత్సరాల బాలుడు పొరుగు ఇంటికి దొంగతనానికి వెళ్లి అడ్డువచ్చిన పదేళ్ల సహస్ర అనే చిన్నారిని అతి కిరాతకంగా చంపేసాడు. ఇవి రెండు ఉదాహరణలు మాత్రమే. ఇటువంటి సంఘటనలు కోకొల్లలు.అసలేం జరిగింది.. ఏం జరుగుతోంది.. ఏం జరగబోతోంది.. నాకిప్పుడే తెలి యాలి. . అని ఓ సినిమాలో ప్రముఖ హాస్య నటుడు చెప్పిన డైలాగ్ ఇది. అంతా మంచే జరిగింది.. మంచే జరుగుతోంది.. మంచే జరగబోతోంది. కాదు.. కాదు.. అంతా చెడునే జరిగింది.. చెడునే జరుగుతోంది.. చెడునే జరగబోతోంది. భూత, భవిష్యత్, వర్తమాన కాలాలకు సంభందించిన ఈ రెండూ భిన్న పార్శ్వాలు. రెండూ వాస్తవమే. ఈ రెండూ కూడా ఈ కాలంలో అంతర్జాలం వలన జరిగిన ప్రయోజనాలు, నిష్ప్రయోజనాలు. ఇక్కడే తర్జన భర్జన. నిజమే కదా. చెడు జరుగుతున్నదని దానిని పూర్తిగా నిలిపి వేయలేము, మంచి జరుగుతున్నదని అన్ని సందర్భాలలో కొనసాగించనూ లేము. అంతర్జాలాన్ని ఎలా, ఎప్పుడు, ఎక్కడ వినియోగించుకోవాలో.. ఎప్పుడు.. ఎక్కడ నిలిపి వేయాలో మన చేతిలోనే ఉన్నది. అంటే మన విజ్ఞత పైననే ఆధారపడి ఉన్నది. సాయుధుడు గొప్ప సైనికుడు అవుతాడు లేదా ఉగ్రవాదీ కావచ్చు. ఇక్కడ అంతర్జాలమూ అంతే. సమాజాన్ని శాసిస్తున్న అంతర్జాలం తెచ్చిన మార్పు అంతా ఇంతా కాదు. ఊహకు కూడా అందదు. అరచేతిలో అనంత విశ్వాన్ని అందిస్తున్న అంతర్జాలాన్ని స్వాగతించాలిసినదే. మంచి కోసం ఉపయోగిచుకోవాలి. అదే సమయంలో దాని వలన జరిగే దుష్ప్రభావాలను నిరోధించాలి లేదా నిర్మూలించాలి. కాల మహిమ అని సరిపెట్టుకుంటే చాలదు. అంతర్జాల మహిమను కూడా ఆస్వాదించాలి. మళ్ళీ ఇక్కడే తర్జన భర్జన. ఈ రెండింటిని సమన్వయం చేసుకోవడమెలా?. తద్వారా మంచి కోసం అంతర్జాలాన్ని వాడుకోవడమె లా?. ఇక్కడ కొంత విజ్ఞత మరికొంత పరిపక్వత ఆపై పెంపకము సాధానాలుగా నిలుస్తాయి. ఇందులో వయసు ప్రధానము. బాల్యము, విద్యార్థి దశలో పెంపకము కీలకము.ఇది తల్లిదండ్రుల లేదా పోషణకర్తల చేతిలో/ పర్యవేక్షణలో ఉంటుంది. అంతర్జాలం ద్వారా సాంకేతిక పరికరా లను ఏ విధముగా ఉపయోగించుకుంటున్నారో వారు నిఘా పెట్టాలి. తద్వారా వారు ప్రయోజకులయ్యేలా, ఉన్నత స్థాయిని అందుకునేలా చూడాలి.బాల్యము, విద్యార్థి దశ దాటిన వారి విషయంలో విజ్ఞత, పరిపక్వతలది కీలక భూమిక. అంతర్జాలాన్ని ఉపయోగించుకుని మేధో సంపత్తిని పెంచుకోవచ్చు. సమాజ ప్రయోజనాలకు దోహద పడవచ్చు. నేర ప్రవృత్తిని నేర్పువడం, సమాజ విచ్ఛిన్నానికి పాల్పడడం అన్నది వారి చేతిలో ఉంటుంది. అందుకే కాల మహిమ, అంతర్జాల మహిమ అని సరిపెట్టుకోకండి. సమాజ హితము కోసం పాటుపడండి. మంచి మనసున్న మనుషులుగానే నిలిచిపోండి. మనం చేసే మంచి పనులకు అంతర్జాలమూ తోడైతే అదేకదా స్వర్గం.




బాశెట్టి
శ్రావణ్ కుమార్,
సీనియర్ జర్నలిస్ట్.
7207201154.

# మనిషి భయం- మార్కెట్ !?



వస్తు మార్పిడి నుంచి వినిమయ సమాజంగా 'పరిణామం' చెందిన మానవ ప్రపంచం వస్తూత్పత్తి బిలియనీర్లు/కుబేరుల గుప్పిట్లో కీలుబొమ్మగా మారిపోయింది. భౌతిక అవసరాల కోసం మొదలైన వస్తూత్పత్తి క్రమం ఇప్పుడు అవసరాలను సృష్టించే దశకు దిగజారి పోయింది. ఈ వస్తువుల వినిమయ వస్తుమాయాజాలంలో మనిషిని బంధీగా మార్చిన మార్కెట్ వాడిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. ఫలితంగా కుటుంబ,సామాజిక బంధాలు వస్తు వ్యామోహంలో పడిపోయి నాశనమైపోయాయి. ఇదే ఈనాడు మనిషి జీవితాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. ఇది మనిషి మనిషికి మధ్య అంతరాలను సృష్టించింది.ఆ అంతరాలు ఇప్పుడు ఒక అగాధంగా మారిపోయాయి. సంపద,వనరులు కొద్దిమంది చేతుల్లో మాత్రమే కేంద్రీకృతమవుతూ తీవ్రమైన సామాజిక అశాంతిని సృష్టించింది.ఈ కుబేరుల లాభాపేక్ష నుంచి ఆధిపత్యం,దురాక్రమణ ఆలోచనలు పెచ్చరిల్లి తమ ఉత్పత్తులను మనుషులకు అంట గట్టే ఒక విశాలమైన మార్కెట్ గా సమాజాన్ని దిగజార్చే దిశలో వ్యూహాలు రూపుదిద్దుకున్నాయి.దాన్లో భాగమే కరోనా లాంటి వైరస్ సృష్టి అని అర్థం చేసుకోవాలి. ఆయుధాలతో యుద్ధాలు భారీ వ్యయంతో కూడుకున్నవి. ప్రయాసలతో కూడుకున్నదనే నిర్ధారణలో జీవాయుధాల సృష్టి మొదలైంది. ఇలాంటి జీవా యు ధాలను అమెరికా గతం లోనే అనేకం సృష్టించింది. వాటిని ఆయుధాలుగా మార్చుకుంది.ఏకంగా ఆ ఆయుధాలను తన దేశ ప్రజలైన అమెరికన్లపైనే ప్రయోగించిన దుర్మార్గపు చరిత్ర అమెరికాది.ఇలాంటి చరిత్ర యూరప్‌లోని అనేక దేశాలకూ ఉన్నది.తాజాగా ఈ జబ్బు కొత్తగా అభివృద్ధి చెందిన దేశాలకు సోకింది.అదే నేడు ప్రపంచాన్ని భయపెడుతున్న కరోనా వైరస్.ఇలాంటి జీవాయుధా లతో మనిషిని భయపెట్టి వారి జేబులు కొల్లగొట్టే అతి పెద్ద వ్యాపార వ్యూహమిది. జబ్బులను సృష్టించడం,వాటికి మందులు, వాక్సిన్లు,టీకాలు తయారు చేసి అమ్ముకోవడం అనే అల్లోపతి మాఫియా వ్యూహం ఇది. ఈ వ్యూహంలో ప్రపంచంలోని ఇతర వైద్య విధానాలన్నీ ఎందుకూ కొరగానివిగా మారిపోయాయి. కొన్ని వైద్య విధానాలైతే దాదాపుగా అంతరించే దశకు చేరు కుంటున్నాయి.




- గండె గోవర్ధన్

# క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించిన రష్యా టెన్నిస్ ప్లేయర్.. రూ. 37 లక్షలు జరిమానా వేసిన...



రష్యా స్టార్ టెన్నిస్ ప్లేయర్ డానియల్ మెద్వెదెవ్ యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్‌లో తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. ఫ్రాన్స్ ప్లేయర్ బెంజమిన్ బోంజి చేతిలో 6-3, 7-5, 7-6(7-5), 6-0, 4-6 తేడాతో ఓడిపోయాడు. దీంతో సహనం కోల్పోయిన అతను తన రాకెట్‌ను విరగ్గొట్టాడు. అంతకుముందు మ్యాచ్‌లోనూ మెద్వెదెవ్ క్రీడా స్ఫూర్తిగా విరుద్ధంగా ప్రవర్తించాడు. చైర్ అంపైర్‌తో వాగ్వాదానికి దిగాడు. దీన్ని తప్పుబట్టిన ప్రేక్షకులతో అసభ్యంగా ప్రవర్తించాడు. అసభ్యకరమైన సైగలు చేశాడు. మెద్వెదెవ్ ప్రవర్తనపై టెన్నిస్ వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే యూఎస్ నిర్వాహకులు అతనిపై చర్యలు చేపట్టారు. భారీ జరిమానా విధించారు. 42 వేల డాలర్లు అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.37 లక్షలు ఫైన్ పడింది. క్రీడా స్ఫూర్తిగా విరుద్ధంగా ప్రవర్తించినందుకు 30 వేల డాలర్లు, రాకెట్‌ను విరగ్గొట్టినందుకు 12,500 డాలర్లు జరిమానా విధించారు. తొలి రౌండ్‌లో నిష్క్రమించడంతో మెద్వెదెవ్‌కు ప్రైజ్‌మనీ రూపంలో దాదాపు రూ. 96 లక్షలు అందుతాయి. ఆ మొత్తంలో జరిమానా రూపంలో మూడో వంతు కంటే ఎక్కువే మెద్వెదెవ్ నష్టపోనున్నాడు.

# ఆసియా షూటింగ్‌లో గుర్‌ప్రీత్‌కు రెండు స్వర్ణాలు.. తెలంగాణ షూటర్లకు కూడా గోల్డ్ మెడల్



కజకిస్థాన్‌లో జరుగుతున్న ఏసియన్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత షూటర్ గుర్‌ప్రీత్ సింగ్ అదరగొట్టాడు. గురువారం 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ ఈవెంట్‌లో రెండు బంగారు పతకాలు(వ్యక్తిగత, టీమ్ ఈవెంట్లలో) కైవసం చేసుకున్నాడు. వ్యక్తిగత ఈవెంట్‌లో స్వర్ణం, రజతం భారత్ ఖాతాలోనే చేరాయి. గుర్‌ప్రీత్ 572 స్కోరుతో విజేతగా నిలిచాడు. మరో భారత షూటర్ అమన్‌ప్రీత్ సింగ్ కూడా 572 స్కోరు చేశాడు. కానీ, గుర్‌ప్రీత్ కంటే అతని కంటే సెంటర్ స్పాట్ వద్ద ఎక్కువసార్లు షూట్ చేయడంతో అగ్రస్థానం దక్కింది. దీంతో అమన్‌ప్రీత్ రెండో స్థానంలో రజతంతో సరిపెట్టాడు. ఇక, టీమ్ ఈవెంట్‌లో గుర్‌ప్రీత్, అమన్‌ప్రీత్, హర్ష్ గుప్తా కలిసి 1,709 స్కోరుతో గోల్డ్ మెడల్ గెలిచారు. ఇదే ఈవెంట్‌లో జూనియర్ విభాగంలో కూడా స్వర్ణం భారత్‌కే దక్కింది. సూరజ్ శర్మ, మురళీధర్ నాయుడు, ముకేశ్ నేలవల్లిలతో కూడిన భారత జట్టు 1,703 స్కోరుతో టైటిల్ కైవసం చేసుకుంది. మురళీధర్, ముకేశ్ తెలంగాణకు చెందిన షూటర్లు కావడం విశేషం. 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ వ్యక్తిగత ఈవెంట్‌లో సూరజ్(571) రజతం సాధించగా.. మురళీ ధర్(568) కాంస్యం గెలిచాడు. ఇక, 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ జూనియర్ ఈవెంట్‌లో సామ ఉల్లా ఖాన్, ఆడ్రియన్ కర్మాకర, కుషాగ్రా సింగ్ త్రయం(1,844) విజేతగా నిలిచింది. టోర్నీలో భారత్ పతకాల సంఖ్య 82కు చేరింది. 44 స్వర్ణాలు, 20 రజతాలు, 18 కాంస్య పతకాలతో మెడల్ టేబుల్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. కజకిస్థాన్(59), చైనా(37) రెండు, మూడు స్థానాలో ఉన్నాయి.

## టీ20 క్రికెట్‌లో సంచలనం..
# ఒక్క బంతికి 22 రన్స్..



వెస్టిండీస్ ఆల్‌రౌండర్ రొమారియో షెఫర్డ్ చరిత్ర సృష్టించాడు. కరేబియన్ ప్రీమియర్ లీగ్(సీపీఎల్)లో అతను సృష్టించిన చరిత్ర ఎవరూ ఊహించనది. ఒకే ఒక్క బంతికి షెఫర్డ్ 22పరుగులు రాబట్టాడు. ఒక్క బంతికి అత్యధిక రన్స్ సాధించిన బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పాడు. సీపీఎల్‌లో షెఫర్డ్ గయానా అమెజాన్ వారియర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మంగళవారం సెయింట్ లూసియాతో జరిగిన మ్యాచ్‌లో అతను ఈ ఫీట్ సాధించాడు. బౌలర్ ఒషానె థామస్ వేసిన 15వ ఓవర్‌లో మూడో బంతిని అతను నో బౌల్ వేశాడు. ఆ బంతికి రన్స్ ఏం రాలేదు. ఆ తర్వాత ఫ్రీ హిట్‌ను వైడ్‌గా వేశాడు. మళ్లీ వేసిన ఫ్రీ హిట్‌ను షెఫర్డ్ సిక్సర్‌గా కొట్టాడు. అది కూడా నో బాల్ కావడంతో మరో ఫ్రీ హిట్ వచ్చింది. ఆ బంతిని కూడా సిక్స్‌గా మలిచాడు. ఆ బాల్ కూడా నో బాల్‌గా తేలింది. మూడో ఫ్రీ హిట్‌ను షెఫర్డ్ మరోసారి బౌండరీ ఆవలకు తరలించాడు. అది లీగల్ డెలివరీ కాగా మొత్తంగా ఒక్క బంతికి 22 రన్స్(1నోబాల్, 1వైడ్, 7నోబాల్, 7నోబాల్, 6) వచ్చాయి. మొత్తంగా ఆఓవర్‌లో 33 రన్స్ వచ్చాయి. ఆ మ్యాచ్‌లో షెఫర్డ్ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 34 బంతుల్లో 73 పరుగులతో అజేయంగా నిలిచాడు. దీంతో గయానా అమెజాన్ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 202 పరుగుల భారీ స్కోరు చేసింది. అయితే, షెఫర్డ్ పోరాటం వృథా అయ్యింది. 203 పరుగుల భారీ లక్ష్యాన్ని గయానా కాపాడుకోలేకపోయింది. ఆ లక్ష్యాన్ని సెయింట్ లూసియా కింగ్స్ 18.1 ఓవర్లలో 6 వికెట్లే కోల్పోయి ఛేదించింది.

## ఆసియా కప్‌లో
# ఆ ముగ్గురే గేమ్ చేంజర్స్ : సెహ్వాగ్



మరికొద్ది రోజుల్లో ప్రారంభంకానున్న ఆసియా కప్‌లో భారత్ విజయాల్లో జస్ప్రిత్ బుమ్రా, అభిషేక్ శర్మ, వరుణ్ చక్రవర్తి కీలక పాత్ర పోషిస్తారని భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ జోస్యం చెప్పాడు. సోనీ స్పోర్ట్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో.. ఆసియాకప్‌లో బుమ్రా, అభిషేక్, వరుణ్ గేమ్‌చేంజర్స్‌గా మారతారని చెప్పాడు. 'అభిషేక్ శర్మ గేమ్ చేంజర్ అవుతాడని అనుకుంటున్నా. బుమ్రా ఎప్పుడూ గేమ్ చేంజరే. వరుణ్ చక్రవర్తి మిస్టరీ బౌలింగ్‌తో చాంపియన్స్ ట్రోఫీలో సత్తాచాటాడు. టీ20 ఫార్మాట్‌లో జరిగే ఆసియా కప్‌లోనూ రాణిస్తాడు. ఈ ముగ్గురు చేంజర్లు భారత్‌ను గెలిపిస్తారు.' అని సెహ్వాగ్ తెలిపాడు. అలాగే, ఇటీవల వర్క్‌లోడ్ గురించి తీవ్ర చర్చ జరుగుతుండగా దానిపై సెహ్వాగ్ తన అభిప్రాయాన్ని పంచుకున్నాడు. బౌలర్లకు వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ అవసరమన్నాడు. 'బ్యాటర్లకు వర్క్‌లోడ్ ప్రాబ్లమ్ ఉంటుందని అనుకోను. వారు ఆడగలరు. అలాగే, ఎక్కువ మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం లేదు. బౌలర్లకు, ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్లకు పనిభారం నిర్వహణ కీలకం.' అని చెప్పాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ సరిగా ఉంటేనే వారు చాలా కాలం ఆడగలరని, ఫాస్ట్ బౌలర్లు ఫిట్‌గా ఉంటే ఆసియా కప్, వరల్డ్ కప్ లాంటి పెద్ద టోర్నీల్లో భారత్ విజయవకాశాలు మెరుగుపడతాయని చెప్పుకొచ్చాడు.


## ప్రీమియం బైకులపై జీఎస్టీ భారం



ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ సంస్కరణల నిర్ణయం అనేక వర్గాల్లో సంతోషాన్ని పెంచింది. అయితే, బైక్ ప్రియులకు మాత్రమే ఇది బ్యాడ్‌న్యూస్ అయింది. ముఖ్యంగా ఎక్కువ సామర్థ్యం కలిగిన మోటార్‌సైకిళ్లను కొనాలనుకునే వారికి ఇది అసంతృప్తిని కలిగించవచ్చు. జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రీమియం మోటార్‌సైకిళ్లు, ముఖ్యంగా 350సీసీ, అంతకంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం ఉన్న బైకుల ధరలు పెరగనున్నాయి. ఇదే సమయంలో తక్కువ సామర్థ్యం ఉన్న బైక్ ధరలు మాత్రం తగ్గనున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ అంశమే వైరల్ అవుతోంది. కేంద్రం జీఎస్టీ శ్లాబ్‌లను నాలుగు నుంచి రెండింటికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. దీనివల్ల ఇప్పటి శ్లాబుల ప్రకారం 350సీసీ వరకు ఉన్న మోటార్‌సైకిళ్లపై 28 శాతంగా ఉన్న జీఎస్టీ 18 శాతానికి తగ్గుతుంది. సెస్ కూడా కలుపుకుంటే 31 శాతానికి చేరుతుంది. సంస్కరణల్లో భాగంగా 2 శ్లాబులకు జీఎస్టీ పరిమితమైతే, 12%, 28% శ్లాబులు ఉండవు. కాబట్టి చాలావరకు ఉత్పత్తులు 5%, 18% పరిధిలోకి చేరతాయి. లగ్జరీ, సిన్ గూడ్స్ మాత్రమే అత్యధిక 40 శాతం జీఎస్టీ పరిధిలోకి వెళ్తాయి. దీని ప్రకారం, 350సీసీ ఆపైన మోటార్‌సైకిళ్లు లగ్జరీ కిందకు రానున్నందున, వాటిపై 40 శాతం జీఎస్టీ వర్తిస్తుంది. దీనికి అదనంగా 3 శాతం సెస్సు ఫలితంగా ఈ బైకుల ధరలు భారీగా పెరుగుతాయి. అయితే, కొవిడ్ తర్వాత వినియోగదారుల కొనుగోలు ధోరణిలో వచ్చిన మార్పు కారణంగా ఇటీవల ప్రీమియం బైకులను కొనేవారి సంఖ్య పెరుగుతోంది.

## టారిఫ్‌ల దెబ్బకు కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 28 : దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. భారత ఉత్పత్తులపై అమెరికా ప్రతీకార సుంకాల విధింపు అమలులోకి రావడంతో సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. వరుసగా రెండోరోజు గురువారం ఇంట్రాడేలో 800 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 705.97 పాయింట్లు కోల్పోయి 80,080.57 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 211.15 పాయింట్లు కోల్పోయి 24,500.90 వద్ద స్థిరపడింది. దీంతో వరుసగా రెండు రోజుల్లో సెన్సెక్స్ 1,555 పాయింట్లు నష్టపోవడంతో మదుపరులు పది లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. దీంతో బీఎస్ఈలో లిస్టయిన కంపెనీల విలువ రూ.9,69,740.79 కోట్లు కరిగిపోయి రూ.4,45,17,222.66 కోట్లు(5.08 ట్రిలియన్ డాలర్లు)కు తగ్గింది.



# తెలంగాణలో చేనేత రంగానికి జీఎస్టీ రద్దు చేయాలి

## జోడో యాత్రలో ఇచ్చిన హామీని అమలు చేయాలి - రాహుల్ గాంధీకి బొల్ల శివ శంకర్ బహిరంగ లేఖ

మొదటిపేజీ తరువాయి...

**విశ్వంభర, హైదరాబాద్ :** చేనేత రంగంపై జీఎస్టీని రద్దు చేయాలని, చేనేత కార్మికులకు న్యాయం చేయాలనిఅఖిల భారత పద్మశాలి రాజకీయ విభాగం అధ్యక్షుడు, చేనేత/నేతన్న యాత్ర ఇన్‌ఛార్జ్ బొల్ల శివశంకర్ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి లేఖ రనాశారు. తెలంగాణలో భారత్ జోడో యాత్ర సందర్భంగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేనేత రంగంపై జీఎస్టీ రద్దు చేసి, నేత కార్మికులకు మద్దతు అందిస్తూ ఈ సాంప్రదాయ పరిశ్రమను బలోపేతం చేస్తామని మీరు హామీ ఇచ్చారు. ఈ హామీ తెలంగాణలోని వేలాది చేనేత కార్మికుల్లో, జీవనోపాధి కోసం పోరాడుతున్న వారిలో ఆశలు రేకెత్తించింది.



తెలంగాణ చేనేత రంగం పోచంపల్లి, గద్వాల్, నారాయణపేట వంటి ప్రాంతాల్లో తన గొప్ప వారసత్వంతో ప్రసిద్ధి చెందింది. వేలాది నేత కార్మికులకు జీవనాధారాన్ని అందిస్తోంది. అయితే, ఈ కార్మికులు తమ జీవనోపాధిని కాపాడుకోవడంలో తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటున్నారు. చేనేత రంగంపై జీఎస్టీ రద్దు చేయడానికి మీ హామీని నెరవేర్చేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని వెంటనే చర్యలు తీసుకోమని కోరడానికి మీ జోక్యాన్ని కోరుతూ ఈ లేఖ రాస్తున్నానన్నారు. ఈ లేఖలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను బొల్ల శివశంకర్ రాహుల్‌కు వివరించారు.

1. జీఎస్టీ భారం: పత్తి దారంపై 5% జీఎస్టీ%ు% మరియు సింథటిక్ దారంపై 12-18% జీఎస్టీ వల్ల ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా పెరిగాయి, దీనివల్ల అమ్మకాలు 20-50% తగ్గాయి. దీనితో నేత కార్మికుల రోజువారీ ఆదాయం కేవలం ?500-750కి పడిపోయింది, ఇది చాలా మందిని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టింది.
2. పవర్ లూమ్‌లతో పోటీ: 1985 హ్యాండ్‌లూమ్ (రిజర్వేషన్ ఆఫ్ ఆర్టికల్స్) చట్టం బలహీనంగా అమలు కావడంతో, పవర్ లూమ్‌లు తక్కువ ధరలతో ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నాయి, దీనివల్ల చేనేత కార్మికులు పోటీపడలేకపోతున్నారు. 3. ఉపాధి క్షీణత: తక్కువ వేతనాలు మరియు మద్దతు లేకపోవడంతో యువత ఈ రంగాన్ని విడిచిపెడుతోంది. మహిళా నేత కార్మికులు, ఎక్కువ శాతం ఉన్నవారు, లింగ ఆధారిత వేతన వివక్షతతో పాటు ఆస్తమా, క్షయ వంటి ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు.
4. మార్కెటింగ్ సవాళ్లు: ముడి సరుకు ధరలు పెరగడం, ఈ-కామర్స్‌కు సంబంధించిన డిజిటల్ అవగాహన లేకపోవడం, మధ్యవర్తుల దోపిడీ వల్ల అమ్మకాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి, దీనితో చాలా మంది నేత కార్మికులు మెరుగైన అవకాశాల కోసం వలస వెళ్తున్నారు.

**మా విజ్ఞప్తులు:** మీరు అణగారిన వర్గాల కోసం పోరాడే గౌరవనీయ నాయకుడిగా, తెలంగాణ చేనేత కార్మికులకు న్యాయం చేయడానికి ఈ క్రింది చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము:

1. 0% జీఎస్టీ కోసం విజ్ఞప్తి: తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి, చేనేత దారం మరియు ఉత్పత్తులపై జీఎస్టీని పూర్తిగా (0% జీఎస్టీ) రద్దు చేయాలని డిమాండ్ చేయమని దయచేసి ఆదేశించండి. ఇది ఉత్పత్తి ఖర్చులను తగ్గించి, పోటీతత్వాన్ని పెంచి, నేత కార్మికుల వలసను నిరోధిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ భారాన్ని భరిస్తున్న ఉదాహరణను అనుసరించి, తెలంగాణ కూడా మీ హామీని నెరవేర్చాలి.
2. చేనేత రంగాన్ని బలోపేతం చేయడం: తెలంగాణలో మినీ హ్యాండ్‌లూమ్ పార్కులు మరియు నైపుణ్య శిక్షణ కేంద్రాల స్థాపనకు మద్దతు ఇవ్వండి, ఇది ఉపాధిని సృష్టించి, యువతను ఈ రంగంలోకి ఆకర్షిస్తుంది.
3. సబ్సిడీలు మరియు మార్కెటింగ్ మద్దతు: ముడి సరుకుపై సబ్సిడీలను పెంచడం, ఈ-కామర్స్ మరియు ఎగుమతి అవకాశాలను మెరుగుపరచడం ద్వారా చేనేత ఉత్పత్తుల మార్కెట్ యాక్సెస్‌ను పెంచాలి.
4. కార్మికుల సంక్షేమం: లింగ ఆధారిత వేతన వివక్షను నిర్మూలించడానికి మరియు నేత కార్మికులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి ఆరోగ్య బీమా పథకాలను విస్తరించడానికి చర్యలు తీసుకోవాలి.
5. నిబంధనల అమలు:
1985 హ్యాండ్‌లూమ్ (రిజర్వేషన్ ఆఫ్ ఆర్టికల్స్)చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరండి, తద్వారా పవర్ లూమ్‌ల నుండి అన్యాయమైన పోటీని అరికట్టవచ్చు.

# ట్రంప్ టారిఫ్‌లకు జీఎస్టీ సంస్కరణలతో పరిష్కారం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఉత్పత్తులపై విధించిన అధిక 50 శాతం సుంకాలు అమల్లోకి వచ్చాయి. దీని పట్ల ఇప్పటికే అనేక రంగాల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ సంస్కరణలు టారిఫ్ భారాన్ని భర్తీ చేయవచ్చని నిపుణులు భరోసా ఇస్తున్నారు. దీపావళి నుంచి అమల్లోకి రాబోయే జీఎస్టీ సంస్కరణలు కొంత ఉపశమనం కలిగించవచ్చని ఫిచ్ సొల్యూషన్స్ కంపెనీ బీఎంఐ గురువారం ప్రకటనలో వెల్లడించింది. అంతేకాకుండా ఈ దశాబ్దం మొత్తం భారత్ ఆసియాలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థలలో ఒకటిగా ఉండే అవకాశం ఉందని అభిప్రాయపడింది. అమెరికా అధిక టారిఫ్ కొన్ని రంగాలను తీవ్రంగా దెబ్బ తీసినప్పటికీ, భారత జీడీపీ 6 శాతా నికి మించి వృద్ధిని నమోదు చేయగలదు. దశాబ్దం చివరి నాటికి కొంత తగ్గి 6 శాతంగా ఉండవచ్చు. 2010-2019 మహమ్మారికి ముందు సగటు 6.5 శాతం కంటే కొంచెం తక్కువే అయినప్పటికీ, ఆసియాలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థలలో ఒకటిగా కొనసాగలదని బీఎంఐ అంచనా వేసింది. ఇక, వచ్చే దశాబ్దంలో ఉత్పాదకత దాదాపు 5 శాతం పెరుగుతుందని, తద్వారా వృద్ధికి గణనీయమైన మద్దతు ఇస్తుందని అభిప్రాయపడింది. తాజా జీఎస్టీ సంస్కరణలు వృద్ధికి అడ్డంకిగా ఉన్న సమస్యలను పరిష్కరించగలవు. ఇప్పటివరకు ఉన్న అంచనాలే వృద్ధికి ఊతమిస్తున్నప్పుడు, దీపావళి తర్వాత మరింత దోహదపడతాయని భావిస్తున్నట్టు బీఎంఐ వివరించింది. వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) నిర్మాణంలో కీలక మార్పులు చేస్తూ కేంద్రం ఇటీవల నాలుగు శ్లాబుల(5%,12%,18%,28%) స్థానంలో 5%, 18% శ్లాబ్‌లను ప్రకటించింది. దీపావళి నుంచి ఇది అమల్లోకి రానుండగా, దీనివల్ల సరసమైన ధరలో ఉన్న కార్ల ధరలూ తగ్గుతాయని, పండుగ సీజన్ కావడంతో డిమాండ్‌కు మరింత మద్దతిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న జీఎస్టీ విధానంలో వాహనాలకు సంబంధించి ఇంజిన్ సామర్థ్యం, పరిమాణం విషయంలో వర్గీకరణ సమస్యలను కొత్త రేట్ల నిర్ణయం పరిష్కరించే అవకాశం ఉందని బీఎంఐ తెలిపింది. కొత్త శ్లాబ్ రేట్లు దేశ జీడీపీకి కీలకమైన ఆర్థిక సేవలు, వాహన, సిమెంట్ రంగాలకు లాభదాయకమని ఆర్థిక నిపుణులు అంచనా కడుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో ప్రకటించిన ఆదాయ పన్ను



తగ్గింపునకు తోడు తాజా జీఎస్టీ సంస్కరణలతో దేశ వినియోగానికి రూ. 5.31 లక్షల కోట్ల మేర ప్రయోజనాలు లభించనున్నాయి. ఇది దేశ జీడీపీలో 1.6 శాతానికి సమానం. ఈ పరిణామాల మధ్య అమెరికా టారిఫ్ ప్రభావం తక్కువగా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.

## 95 శాతం ఒరిజినల్.. చిరంజీవి సినిమాపై
# హైప్ పెంచేస్తున్న అనిల్ రావిపూడి



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి మన శంకర ప్రసాద్‌గారు సినిమాతో అభిమానులకు కావాల్సిన ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించేందుకు రెడీ అవుతున్నాడని తెలిసిందే. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో రాబోతున్న ఈ సినిమాలో వినోదం ఏ రేంజ్‌లో ఉండబోతుందో ఫస్ట్ గ్లింప్స్‌తోనే హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్ అనిల్ రావిపూడి. కాగా గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో అనిల్ రావిపూడి చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట రౌండప్ చేస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. సాధారణంగా సీనియర్ హీరోలను సిల్వర్ స్క్రీన్‌పై స్లిమ్‌గా చూపించేందుకు కొన్ని సందర్భాల్లో వీఎఫ్ఎక్స్ వాడుతుంటారని తెలిసిందే. ఈ సినిమాలో మాత్రం అలాంటిదేమి వినియోగించలేదు. మన శంకర ప్రసాద్‌గారు గ్లింప్స్‌లో మీరు చూస్తున్న చిరంజీవి విజువల్స్ 95 శాతం ఒరిజినల్‌వేనని.. చిరంజీవి సార్ ఇలా స్లిమ్, సూపర్ యాక్టివ్‌గా కనిపించేందుకు చాలా కష్టపడ్డారని చెప్పుకొచ్చాడు అనిల్ రావిపూడి. చిరంజీవిని సూట్ లాంటి క్లాసీ దుస్తుల్లో ఉండటమంటే తనకు చాలా ఇష్టమన్నాడు అనిల్ రావిపూడి. ఇది కేవలం శాంపిల్ మాత్రమే..

మీ అందరికీ ఇంకా స్టఫ్ రెడీ అవుతోంది. తాజా లుక్ విషయంలో క్రెడిట్ కేవలం చిరంజీ వికే ఇస్తానన్నాడు అనిల్ రావిపూడి. ఈచిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల-విష్ణు ప్రసాద్ హోం బ్యానర్ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కి స్తున్నారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి మ్యూజిక్,బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తునాడు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండ గా.. విడుదల తేదీపై క్లారిటరావాల్సిఉంది. చిరంజీవి బింబిసార ఫేంమల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో నటిస్తోన్న విశ్వంభర షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే కాన్సెప్ట్ పోస్టర్ విడుదల చేయగా.. నెట్టింట హల్ చల్ చేస్తోంది. సోషియా ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమాలో త్రిష ఫీమే లీడ్ రోల్‌లో నటిస్తోంది.

# ఇకపై సింగిల్ గానే..!



సీనియర్ నటి మనీషా కోయిరాలా జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఒకప్పుడు హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగారు. బాలీవుడ్ సినిమాల్లో తనదైన ముద్ర వేసిన నటి. ఒకే ఒక్కడు, క్రిమినల్‌లాంటి చిత్రాలతో తెలుగు లోనూ అంతే ఫేమస్ అయ్యారు. ఇలా సంచలనమైన మనీషా జీవితం ఒక్క సారిగా కుదుపులకు లోనైంది. మహమ్మారి క్యాన్సర్ బారిన పడటం తిరిగి కోలుకోవడం తెలిసిందే. వ్యక్తిగత జీవితంలోనూ మనీషా ఎన్నో సవాళ్లను ఎదుర్కున్నారు. నటిగా ఫాంలో ఉన్న సమయంలో రిలేషన్స్ షిప్స్ విషయం లోనూ మనీషా పేరు అంతే హైలైట్ అయింది. నానా పటేకర్ తో కలిసి అగ్ని సాక్షి సినిమా చేస్తోన్న సమయంలో అతడితో ప్రేమలో పడిందన్నది ఓ సంచలనం. దీంతో పెళ్లైన నానా పటేకర్ తో ప్రేమాయణం ఏంటని తీవ్ర విమర్శలు ఎదుర్కున్నారు. అటుపై సౌదాగర్ సినిమాలో నటించిన వివేక్ ముష్రాన్ తోనూ సంబంధం ఉందని ప్రచారం జరిగింది. వాళ్లిద్దరి అనంతరం మార్కెట్ సినిమా సమయంలో ఆర్యన్ వేద్ తోనూ రిలేషన్ షిప్ లో ఉందని అప్పటి బాలీ వుడ్ మీడియా కోడై కూసింది. హుస్సేన్ బాబాయ్ గా పేరొందిన డీజే హుస్సేన్, నేపాల్ లోని ఆస్ట్రేలియా అంబా సిడర్ క్రిస్పిన్ కొనరాయ్, లండన్ వ్యాపారి సిసిల్ అంథోనీ, అమెరికన్ స్పోర్ట్స్ కౌన్సిలర్ క్రిస్టోఫర్ డోరిస్ లాంటి పేర్లు నేపాలీ బ్యూటీ ప్రయాణంలో తెరపైకి వచ్చిన పేర్లు. ఇవన్నీ ముగిసిన అనంతరం 2010 లో సామ్రాట్ దహాయ్ తో వివాహం అంతే సంచలనం. ఆ బంధం కూడా ఎంతో కాలం నిలువ లేదు. పెళ్లైన రెండేళ్లకే విడిపోయారు. అటుపై క్యాన్సర్ బారిన పడటం తిరిగి కోలుకోవడం తెలిసిందే. ఈ మొత్తం ప్రయాణంలో సరైన జీవితం కానిది ఏది?అంటే రిలేషన్ షిప్స్ లో ఉన్నది గానే మనీషా కోయి రాలా పేర్కొంది. రిలేషన్ షిప్స్ కారణంగా చాలా సమయం వృద్దా చేసుకు న్నానని తెలిపింది. వ్యక్తిగత...వృత్తిగత జీవితాలపై ఆ ప్రభావం పడిందన్నారు. ప్రస్తుతం సింగిల్‌గా ఉన్నా నని..ఇదే ఎంతో సంతోషంగా ఉందన్నారు. అప్పుడప్పుడు ఒంటరి అన్న భావన కలిగినా? ఆ ఆలోచన నుంచి బయటకు వస్తే ఇదే ఉత్తమమైన జీవితంగా పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరి జీవితంలో ఓ బ్యాడ్ ఫేజ్ ఉంటుందని...తన జీవితంలో రిలేషన్ షిప్స్ సహా అనారోగ్య కారణాలుగా తల్లికిం దులైందని తెలిపారు.

# నేను వేరే పెళ్లి చేసుకోవాలని అనుకున్నా..!



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాజీ భార్య రేణూ దేశాయ్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. నటిగా, నిర్మాతగా, దర్శకురాలిగా సత్తా చాటింది. పవన్ కళ్యాణ్ నుండి విడిపోయిన తర్వాత రేణూ తన పిల్లలని చూసుకుంటూ కాలంగ గడుపుతుంది. ఈ మధ్య టైగర్ నాగేశ్వరరావు అనే సినిమాతో రీఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా హిట్ కాకపోవడంతో సైలెంట్ అయింది. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రేణూ దేశాయ్ అప్పుడప్పుడు పలు ఇంట్రెస్టింగ్ విషయాలని షేర్ చేస్తూ వార్తలలో నిలుస్తుంటుంది. పవన్ నుండి విడిపోయాక రేణూ దేశాయ్ మళ్లీ పెళ్లి చేసుకోలేదు. అప్పట్లో తాను ఎవరినో పెళ్లి చేసుకుంటుందని, ఎంగేజ్‌మెంట్ కూడా అయిపోయి ందని వార్తలు వచ్చాయి.తాజాగా తన రిలేషన్ గురించి మాట్లాడుతూ.. అప్పట్లో నేను అరేంజ్డ్ నిశ్చితార్థం చేసుకోవాలి, వేరే రిలేషన్ షిప్‌లోకి వెళ్లాలి అని అనుకున్నాను. అయితే పెళ్లి చేసుకుంటే పిల్లలకి సరైన న్యాయం చేయలేనేమో అని ఆగాను. ఇప్పుడు పిల్లలు ఎదుగుతున్నారు. నేను వేరే జీవితం మొదలు పెడితే వారికి పూర్తి సమయం కేటాయించలేను. అందుకే వేరే రిలేషన్‌లోకి వెళ్లలేదు.ఆద్యకి 18 ఏళ్లు దాటాక తనంతట తాను అన్ని పనులు చేసుకునే స్థాయికి వచ్చాక, తాను బిజీ అయ్యాక పెళ్లి గురించి ఆలోచిస్తానంటూ రేణూ కామెంట్ చేసింది. అంటే భవిష్యత్తులో రేణు దేశాయ్ రెండో పెళ్లి చేసుకొనే అవకాశాలు ఉన్నాయని స్పష్టంగా తెలుస్తుంది. ఇక అకీరా నందన్ వెండితెర ఎంట్రీ గురించి కూడా రేణూ దేశాయ్ మాట్లాడింది.

# సినిమా..
## సమంతతో 200 కోట్ల
# ఎక్స్ పెరిమెంట్..?

సౌత్‌స్టార్ హీరోయిన్ సమంత ఈమధ్యనే తన 1ఏళ్ల సినీ వసంతాలను పూర్తి చేసుకుంది. ఇన్నేళ్ల జర్నీలో సమంత ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. ఇలా వచ్చి అలా కనుమరుగయ్యే హీరోయిన్స్ ఉన్న ఈ టైం లో ఏమాయ చేసావే సినిమాతో పరిచయమై తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకుంది అమ్మడు. కెరీర్ లో స్టార్ క్రేజ్ ని త్వరగానే అందుకుంది సమంత. తొలి సినిమా హిట్ ఆ తర్వాత రాజమౌళి దృష్టిలో పడి ఈగ ఛాన్స్ రావడం. అది కూడా సూపర్ హిట్ అవ్వడం మహేష్, ఎన్ టీ ఆర్ ఇలా స్టార్స్ తో నటించడంతో అమ్మడి రేంజ్ మరింత పెరిగింది. కెరీర్ లో కొంత బ్యాడ్ టైం.. తెలుగులో స్టార్ అయిన సమంత అటు తమిళ్ లో కూడా అదే రేంజ్ ఫాం కొనసాగించింది. అక్కడ కూడా స్టార్స్ తో కలిసి జత కట్టి సత్తా చాటింది సమంత. ఐతే ప్రతి హీరోయిన్ కి కెరీర్ లో కొంత బ్యాడ్ టైం నడుస్తుంది. ఆ టైం ని కూడా చాలా సమర్ధవంతంగా ఫేస్ చేసింది సమంత. ఇక పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్ లో ఇబ్బందులు ఆమెను మరింత వెనక్కి నెట్టాయి. మయోసైటిస్ వల్ల సమంత దాదాపు రెండేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉంది. తెలుగులో విజయ్ దేవరకొండతో ఖుషి సినిమా చేసిన సమంత ఆ తర్వాత మరో సినిమాకు సైన్ చేయలేదు. ఐతే ఆఫ్టర్ లాంగ్ టైం సమంత శుభం సినిమాలో క్యామియో రోల్ చేసింది. ఐతే అది కూడా తన సొంత ప్రొడక్షన్ లో సినిమా కాబట్టే ఆ మూవీలో నటించింది. సమంత ఎప్పుడు వెనకపడ్డా కూడా దానికి డబుల్ ఫోర్స్ తో మళ్లీ ముందుకొస్తుంది. సమంత లీడ్ రోల్ లో రక్త్ బ్రహ్మండ్.. ఈమధ్యనే సిటాడెల్ సీరీస్ తో బాలీవుడ్ ఆడియన్స్ ని అలరించిన సమంత. నెక్స్ట్ రాజ్ అండ్ డీకే చేస్తున్న 200 కోట్ల ప్రాజెక్ట్ లో నటిస్తుందని తెలుస్తుంది. రాజ్ అండ్ డీకే తో సమంత కాంబినేషన్ లో ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ సీరీస్ లు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆ దర్శక ద్వయం నెక్స్ట్ రక్త్ బ్రహ్మండ్ అంటూ ఒక సీరీస్ ని చేస్తున్నారు. నెట్ ఫ్లిక్స్ నిర్మిస్తున్న ఈ వెబ్ సీరీస్ 200కోట్ల బడ్జెట్ తో భారీగా ఉండబోతుందట. ఇందులో సమంత లీడ్ రోల్ లో నటిస్తుంది. సమంతతో అంతబడ్జెట్‌తో సీరీస్ అంటే రిస్క్ అనే చెప్పొచ్చు. కానీ సబ్జెక్ట్ మీద ఉన్నకాన్ ఫిడెన్స్ తో ముందుకెళ్తున్నారట. త్వరలోనే ఈ సీరీస్ కు సంబందించిన అప్డేట్ బయటకు వస్తుంది.



# షాపింగ్ మాల్ ఓపెనింగ్స్‌కి కూడా కమిట్‌మెంట్స్ అడుగుతారు..



సినీ ఇండస్ట్రీకి సంబంధించిన సమస్యలలో కాస్టింగ్ కౌచ్ సమస్య ఒకటి. ఇటీవలి కాలంలో దీని గురించి ఎక్కువగా మనం వింటున్నాం. పలువురు నటీమణులు పలు సందర్భాలలో కాస్టింగ్ కౌచ్ గురించి మాట్లాడుతూ వార్తలలో నిలుస్తుంటారు. ఒకప్పుడు లైంగిక వేధింపుల గురించివ్వరు అంతగా మాట్లాడలేదు కాని ఈ మధ్య మాత్రం ధైర్యంగా మీడియా ముందుకు వచ్చి తాము ఎదుర్కున్న సమస్యలను బయట పెడుతున్నారు.. తాజాగా ఓ హీరోయిన్ ఇండస్ట్రీలో చాలా మంది కమిట్మెంట్స్ అడుగుతారని.. సినిమా ఛాన్స్‌ల కోసమే కాదు షాపింగ్ మాలఓపినింగ్స్ కు కూడా కమిట్మెంట్ అడుగుతారని చెప్పి పెద్ద బాం బ్ పేల్చింది. సునీల్ హీరోగా నటించిన

భీమవరం బుల్లోడు సినిమాలో హీరోయిన్‌గా నటించిన ఎస్తేర్ నోరోన్హా అందరికి గుర్తుండే ఉంటుంది. ఈ అమ్మడు 2013లోపూరి జగన్నాథ్ తమ్ముడు సాయిరా మ్ శంకర్ హీరోగా నటించిన '1000 అబద్దాలు చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. అయితే ఈ మూవీతో ఈ అమ్మడుకు అంత గుర్తింపు రాలేదు. ఆ తరువాత 'భీమవరం బుల్లోడు'సినిమాలో నటించి.. ఓ మాస్తరు విజయాన్ని అందుకుంది. అయితే ఎస్తర్ నోరోన్హా కు అనుకున్న స్థాయిలో

అవకాశాలు అయితే రాలేదు. జయ జానకి నాయక,జులియెట్ లవర్ ఆఫ్ ఇడియట్ ఇలా బ్యాక్ టు బ్యాక్ సిని మాలు చేసిన ఏచిత్రం కూడామంచి విజయం సాధించలేదు. చేసింది తక్కువ సినిమాలే అయినా ప్రేక్షకులకు బాగా నచ్చేసింది ఈ అమ్మడు.

తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఎస్తేర్ నోరోన్హా మాట్లాడుతూ ..హీరోయిన్ గాఎదగాలంటే చెడ్డ దారిలో వెళ్లి త్వరగా స్టార్ అవ్వొచ్చు.. కానీ అది నాకు ఇష్టం లేదు. మిగతా హీరోయిన్స్ మాదిరిగా నేను కమిట్‌మెంట్ స్‌కి ఒప్పుకొని ఉంటే పెద్ద హీరోయిన్ అయ్యే దానిని. షాపింగ్ మాల్స్ ప్రారంభోత్సవానికి కూడా కమిట్మెంట్స్ అడుగుతారు అందుకే నేను వాటికి కూడా దూరంగా ఉంటాను అని ఎస్తేర్ పేర్కొంది. ప్రస్తుతం ఈ అమ్మడి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# లవ్ స్టోరీలో బాలయ్య..!



మనటాలీవుడ్‌లో మాస్ సినిమాలు తీయాలంటే నందమూరి బాలకృష్ణతర్వాతే ఎవరైనా.కేవలం మాస్ సినిమాలు మాత్రమే కాదు, పౌరాణికం, జానపదం వంటి జానర్స్ కి కేర్ ఆఫ్ అడ్రస్ ఆయన. ఫ్యామిలీ స్టోరీస్ ఇప్పట్లో తియ్యడం లేదు కానీ,పాత రోజుల్లో ఫా మిలీ డ్రామాస్‌తో కూడా భారీ బ్లాక్ బస్టర్ హిట్స్ ని కొట్టిన చరిత్ర ఆయనది. అలా అన్ని జానర్స్ లో మెప్పించిన బాలయ్య లవ్ స్టోరీ జానర్ లో మాత్రం ఇప్పటి వరకు నటించలేదు. అదే విధంగా కామెడీ జానర్ లో కూడా ఆయన ఇది వరకు సినిమాలు చేయలేదు. అసలు బాలయ్యతో ఈజానర్స్ లో సినిమాలు తీయా లనే ఆలోచన ఎవరికీ రాదేమో. ఎందుకంటే ఆయనకీ ఉన్న మాస్ ఇమేజ్ అలాం టిది. అయితే బాలయ్య ఎలాంటి జానర్‌లో అయినా అద్భుతంగా నటించగల డు అని అనేక అందర్భాల్లో రుజువు అయ్యింది.

Edited, Published & Owned by KACHAM SATYANARAYANA. Printed at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS, #3-63, THANEDHARPALLE, GHANPUR STATION MANDAL, THANEDHARPALLE, WARANGAL, TELANGANA - 506143. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | RNI No: TGTEL/25/A1676, Email: vishwambhara.daily@gmail.com